AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure

twitter aashithanews | f akshithatelugudaily

శనివారం, ఆగస్టు 23, 2025 | సంపుటి : 15 సంచిక : 287 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

## అవినీతిపై పోరు ఆగదు
## చట్టం తెస్తే ఆక్షేపణ ఎలా ?

ప్రధాని మోడీ



**పాట్నా, ఆగస్ట్ 22 :** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ది చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్య మంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానిన్కెనా తొలగించే మిగతా 2లో..



## గ్రీన్ పవర్ ఉత్పత్తి కేంద్రంగా
# తెలంగాణ
## ప్రతి మండలానికి అంబులెన్స్



త్యాగానికి గుర్తింపుగా ఉద్యోగాలు

సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

యాదాద్రి థర్మల్ స్టేషన్ భూ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ

**హైదరాబాద్/మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా తెలంగాణ ఉందని, జనవరి 15 వరకు యాదాద్రి పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ ప్రజా భవన్ లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మిగతా 2లో..

## అప్పట్లో యూరియా
## కొరత లేదు

పక్కా ప్రణాళికతో పల్లెల్లోకి సరఫరా

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** మాజీ సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన మిగతా 2లో..

## గోదారికి తగ్గిన
## వరద ఉధృతి

భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి

సాగర్‌కు కృష్ణమ్మ పరవళ్లు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :** ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద మిగతా 2లో..

## డీకేకు సీఎం పదవి
## దక్కేనా?

నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి

అంతుచిక్కని కాంగ్రెస్ తీరు



**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :** కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డీకే శివకుమార్ నివురుగప్పిన నిప్పులా తన కోరికను అణచి వేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సీఎం పీఠం మిగతా 2లో..

## జైలులో ఉండి...
## కేజ్రీవాల్ పాలన !

అలాంటి సీఎం దేశానికి అవసరమా?

రేపు ఎవరైనా ఇలాగే చేస్తే...ఎలా ?

సుదర్శన్ రెడ్డి వామ పక్షవాది

హెూంమంత్రి అమిత్ షా



**తిరువనంతపురం, ఆగస్ట్ 22:** అప్పటి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపారు. అలాంటి సీఎం దేశానికి అవసరమా? రేపు మళ్ళీ ఇలాగే చేస్తే ఎలా? అంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హెూంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా మిగతా 2లో..



## గౌరవెల్లి ప్రాజెక్టుకు
## భూసేకరణ

మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :** గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం, రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి మిగతా 2లో..

## హైకోర్టులో కేసిఆర్, హరీష్‌లకు
# చుక్కెదురు

పిసి ఘోష్ కమీషన్‌పై స్టేకు నిరాకరణ

అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళ్తాం

విచారణ నాలుగు వారాలకు వాయిదా



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమీషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో మిగతా 2లో..

## భద్రతా సిబ్బంది కళ్లుగప్పి...
## గోడదూకిన ఆగంతకుడు

అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది. ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ మిగతా 2లో..

## యూరియా సాకుతో
## చెప్పుల రాజకీయం



కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం

మెదక్ ఎంపి రఘునందన్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :** ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని మిగతా 2లో..

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల
## తీరుపై విస్మయం




బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** బీహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీంకోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన మిగతా 2లో..

## భద్రతా సిబ్బంది కళ్లుగప్పి...
# గోడదూకిన ఆగంతకుడు

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

## యూరియా సాకుతో చెప్పుల రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని, కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## ఓట్ల తొలగింపులో
## రాజకీయ పార్టీల తీరుపై విస్మయం




(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బీహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించిన విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## అప్పట్లో యూరియా కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సవిరీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటుకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు.

# గ్రీన్ పవర్ ఉత్పత్తి కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 29 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన 22 థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, వాటిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అతిపెద్దదన్నారు. తెలంగాణకు ఇది ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అని,యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద ప్రణాళిక చేయబడిన ఐదుయూనిట్లలో, రెండు యూనిట్లు ఇప్పటికే ప్రారంభించి దేశానికి అంకితం చేశామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నాయని, మిగిలిన మూడు యూనిట్లలో త్వరలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించటానికి పనులు శరవేగంతోజరుగుతున్నాయన్నారు. సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని, అంతర్జాతీయ ప్రమాణాలతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామని అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని, నాడు అబద్ధపు ప్రచారం చేశారన్నారు.గతంలో స్వయంగా నేను సబ్ స్టేషన్ కు వెళ్లి లాగ్ బుక్ లు చెక్ చేస్తే 12 గంటలు మాత్రమే ఇస్తున్నామని అన్నారు. కానీ 24 గంటలు అని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తమ భూమిని, ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం అందించటం జరిగిందని, వారి త్యాగాలకు గుర్తింపుగా,టీజీ జెన్కో ఉపాధి అవకాశాలను కల్పించాలని నిర్ణయించిందన్నారు.అందులో భాగంగా.. ఏప్రిల్ 4 తేదీ, 2025 న మొదటి విడతగా 112 మంది ఇల్లు కోల్పోయిన వారికి నియామక పత్రాలు అందించామని, దానికి కొనసాగింపుగా ఇప్పుడు భూమిని కోల్పోయిన 335 రైతు





కుటుంబాలకు నియామక పత్రాలను అందజేశామన్నారు. రాష్ట్రంలో తాము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఉద్యోగాలు ఇచ్చి, నియామక పత్రాలు ఇస్తామంటే తాము ఏమైనా అడ్డుకున్నామా? అని ప్రశ్నించారు. 'మీరు ఇవ్వలేదు కాబట్టి.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నాం' అని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో మెరుగైన రోడ్లు వేసుకోబోతున్నామని, ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నల్గొండలోనిర్మిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎంను కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మేము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మీరు ఉద్యోగాలు ఇచ్చి, నియామక పత్రాలు ఇస్తామంటే మేము ఏమైనా అడ్డుకున్నామా..? మీరు ఇవ్వలేదు కాబట్టి..సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చుకుంటున్నామన్నారు. ఇప్పుడు ఉద్యోగం పొందిన వారు 10 నుండి 5గంటల వరకు జాబ్ లాగా ఉండకూడ దన్నారు. భవిష్యత్ లో పొల్యూషన్ ను ఎదుర్కొనేలా ఇన్నోవేటివ్ గా ఆలోచించాలని, టెక్నాలజీ ఎంత పెరిగిన మానవ మేధస్సు అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, భువనగిరి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ తదితరులున్నారు.

# గోదారికి తగ్గిన వరద ఉధృతి

(మొదటి పేజీ తరువాయి)

నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారు జాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ



ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్) కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.. వచ్చింది.. వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ, ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం -చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి.

# జైలులో ఉండి... కేజ్రీవాల్ పాలన !

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి



పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమీషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమీషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమీషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని... కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమీషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.

## అవినీతిపై పోరు ఆగదు
## చట్టం తెస్తే ఆక్షేపణ ఎలా ?

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బీహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## డీకేకు సీఎం పదవి దక్కేనా?

(మొదటి పేజీ తరువాయి)



దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సీఎంనని సిద్ధరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు.

అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
శనివారం, ఆగస్టు 23, 2025
www.aakshitha.com


# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## రెండేళ్లయినా పరిష్కారం లేదు

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి








**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేదంటే ఆందోళన తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కీసర లో జరిగిన టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. తక్షణమే జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య కార్డులను పునరుద్ధరించాలని, అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రిడి టేషన్ ల నియమ నిబంధనలను తక్షణమే విడుదల చేసి కొత్త కార్డులను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లాలో మన సంఘం బలోపేతంగా ఉ ందని రాష్ట్ర కమిటీ కూడా అభినందించిందని తెలిపారు. నూతన సభ్యత్వ నమోదు ప్రక్రియను మండలాలు, నియోజకవర్గాల వారీగా చేపట్టాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్టులందరినీ కూడా సభ్యులుగా చేర్చుకొని సంఘం పటిష్టతకు పాటుపడాలన్నారు. సెప్టెంబర్ 5 వ తేదీ వరకు సభ్యత్వ నమోదులను పూర్తిచేసి నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియను మొదలు పెట్టాలని సూచించారు. జర్నలిస్ట్ లు అంతా ఐక్యమత్యంగా ఉండి పోరాటం చేస్తేనే సమస్యల పరిష్కారం సాధ్యమవు తుందన్నారు. జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయాలను కమిటీ సభ్యులందరూ గౌరవించి అందుకు అనుగుణంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకత్వం సూచించే సూచనల మేరకు జిల్లా కమిటీ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, రామకృష్ణ, బాల్రెడ్డి, రచ్చ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, విజయ్, గోవింద్, రాజిరెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాలరాజు నాగేంద్ర చారి, ఏ వి శ్రీధర్ రావు, దయాకర్ రెడ్డి, రమేష్, లతోపాటు వివిధ ప్రెస్ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులకునానోయూరియా, నానో డిఏపి ఎరువులపై అవగాహన



**కొమురవెల్లి అక్షిత న్యూస్ :**

కొమురవెల్లి రైతు వేదికలో ఇఫ్కో సంస్థ ప్రతినిధులు వ్యవసాయ అధికారులు నానో యూరియా మరియు నానో డిఏపి పంటలపై పిచికారి చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏడిఏ మేడం రాధిక, ఏవో మేడం వెంకట్ రావమ్మ,ఎఇఓ భాస్కర్ రెడ్డి, ఏఈఓ రవళి,కొమురవెల్లి మండల రైతులు, గౌరవ ప్రజా ప్రతినిధులు, ఎరువుల డీలర్లు పాల్గొనడం జరిగింది.ఇస్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఒక బస్తా యూరియా 45 కేజీ, ఒక నానో యూరియా 500 ఎంఎల్ తో సమానమని కావున యూరియా బస్తా కోసం బారులు తీరి సమయం వృధా చేసుకోవడం కంటే ఒక్క 500 ఎమ్మెల్ నానో యూరియా వాడాలని దీనిలో నైట్రోజన్ వృధా కాదని లాభాల విషయంలో చూస్తే బస్తా కంటే బాటిల్ వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ అని అన్నారు.

## కొండమల్లేపల్లిలో సంపూర్ణ బంద్ గో బ్యాక్ మార్వాడి




**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**

మార్వాడి హటావో తెలంగాణ బచావో జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం రోజు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో కొండమల్లేప ల్లి వ్యాపార సంఘ నాయకు లు సంపూర్ణ మద్దతు తెలుపు తూ గో బ్యాక్ మార్వాడి పిలుపుమేరకు వివిధ వర్తక సంఘ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గో బ్యాక్ మార్వాడి నినాదం ద్వారా తెలంగాణ ప్రజల వ్యాపారాన్ని వ్యాపార రంగాన్ని ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు మాత్రమే గో బ్యాక్ మార్వాడి మార్వాడి వాళ్ళు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తూ తెలంగాణ ప్రాంత ప్రజల యొక్క సొమ్మును వాళ్ల రాష్ట్రానికి తరలిస్తూ నకిలీ నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తూ మదమెక్కిన మాటలతో సామాన్య ప్రజలను చులకనాగా చూడడమే కాకుం డా వాళ్లపై ప్రశ్నిస్తే దాడులకు కొన్నిచోట్ల దిగుతున్నారు.అది కాకుండా తెలంగాణ ప్రజలను వ్యాపారస్తులను తాగుబోతు లంటూ తిరుగు బోతులంటూ హేళనగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుల పట్ల అండగా నిలిచి తెలంగా ణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు విద్యావంతులు ఆలోచ న మేరకు గో బ్యాక్ మార్వాడి అన్న నినాదానికి శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండ జిల్లాలో కొండమల్లేపల్లి పట్టణంలో నిరసనను వ్యాపార సంఘాలు వివిధ కుల వృత్తుల వాళ్ళు తమ యొక్క వ్యాపారాన్ని ద్వారా గో బ్యాక్ నినాదంతో దానికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.

# కుట్రల కోటలు బద్దలు కొడతాం

**సూరారపు కృష్ణవేణి**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించి, తెలంగాణ ఆత్మ గౌరవ పతాకనెత్తి పట్టి జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ పార్లమెంట్ సభ్యురాలు, శాసన మండలి సభ్యురాలు, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై పథకం ప్రకారం కుయుక్తులు పన్నుతున్న వాళ్ళ కుట్రల కోటలు బద్ద లు కొడతామని తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి హెచ్చరించారు.స్వరాష్ట్ర సాధన మొదలు సాధించుకున్న తెలంగాణ లో ప్రజల ఆ కాంక్షలు నెరవేరాలని, సమస్యలు పరిష్కారం కావాలని పోరాడిన కవితక్క పై తప్పుడు ప్రచారం చేస్తూ, ఆమె రాజకీయ భవిష్యత్ ను నష్ట పరచాలని వ్యూహాలు పన్నుతో దొడ్డి దారిన విష ప్రచారానికి పూనుకుంటున్న శక్తుల ఆశలు నెరవేరవని ఆమె అన్నారు, కవితక్క ప్రతిష్ట కు భంగం కలిగించాలని చూస్తున్న వారికి ప్రజా క్షేత్రంలో భంగ పాటు తప్పదు అని పేర్కొన్నారు. పార్లమెంట్లో తెలంగాణవాణిని బలంగా వినిపించి అనేక రకాలుగా పోరాడి సాధించిన విజయాల ను ప్రజల మరువరని , మహిళా సమాజం కవితక్కకు అండగా నిలుస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు, బడుగు బలహీన వర్గాల కోసం అనేక రకాల ఉద్యమాలు నిర్వహిస్తున్న కవితక్క నేతృత్వం లో మరిన్ని ప్రజా ఉ ద్యమాలు నిర్మితం అవుతాయి విజయం సాధిస్థాయి అని అన్నారు, కవితక్క తో పెట్టు కుంటే భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయో ప్రజలే తెలుస్తారని తప్పుడు ప్రచారాల పునాదుల పై నిలబడి విర్రవీగుతున్న వాళ్లు కాల గర్భంలో కలిసి పోక తప్ప దని హెచ్చరించారు , విజ్ఞులు అయిన తెలంగాణ ప్రజలు ఉద్యమ బిడ్డ కవితక్కను కంటికి రెప్పలా కాపాడు కుంటారని అన్నారు,

## ఇందిరా మహిళ శక్తి ఉపాధి భరోసాతో నూతన పశువుల కొట్టం ప్రారంభం



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

గరిడేపల్లి లో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పథకం కింద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో నూతనంగా తయారైన పశువుల కొట్టలను, లబ్ధిదారులైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద చేపట్టిన గ్రామపంచాయతీలో కొత్తగా నిర్మించినటువంటి పశువుల కొట్టం ను లబ్ధిదారు రాలు గుండు కళమ్మ మండవ శాంత చేత ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మండల ఉపాధి హామీ పథకంలో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా లో భాగంగా వ్యక్తిగత పనులకు ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుంది దీనిని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది,గరిడేపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం ఈరోజు జరుగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నందు గ్రామసభను ఏర్పాటు చేసి పనుల జాతర 2025 గురించి వివరించి ఉపాధిహామీ లో ఎక్కువ పని దినాలు పని చేసిన వారిని మరియు గ్రామపంచాయతీ సిబ్బందులలో మంచిగా పని చేసిన మల్టీ పర్పస్ వర్కర్ ని గుర్తించి సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సరోజ ఏపీఓ సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ పి ఏ సి ఎస్ చైర్మన్ పెండెం ముత్యాలు గౌడ్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ గట్టి కొప్పుల లక్ష్మా రెడ్డి బండా నర్సిరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ శిరీష పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు ఫీల్డ్ అసిస్టెంట్ సరిత బిల్ కలెక్టర్లు నర్సిరెడ్డి వెంకట్ రెడ్డి వెంకన్న సతీష్ పత్రికా విలేకరులు,గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బందులు మరియు ఈ జి ఎస్ సిబ్బందులు పాల్గొన్నారు.

## సత్య ప్రమాణాల దేవుడు వరసిద్ధి వినాయకుడు

### 27 నుండి గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు అక్షిత ప్రతినిధి.**

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకు రుద్రారం పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరులోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.వంటశాలతో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వినాయక చవితి సందర్భ ంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై.. సెప్టెంబర్ 6వ తేదీన జాతర,లడ్డు వేలం పాట,రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు.భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న,అర్చకులు,ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా సతీష్ మ్యూజిక్ అకాడమీ మహిళా డప్పు బృందం

### నేటి యువతకు ఎంతో ఆదర్శం..



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

గరిడేపల్లి మండలం ఆప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు సతీష్ పేద కుటుంబంలో పుట్టి సాంస్కృతిక కళలపై మక్కువ పెంచుకొని తమ తల్లిదండ్రుల వారసత్వంగా వస్తున్న డప్పు వాయిద్యం చులకనగా చూడకుండా అందరిలా కాకుండా తన లక్ష్యాన్ని డప్పు వాయిద్యం అనేక రకాలుగా సాధన చేసి తను కొందరి మహిళలకు శిక్షణ ఇచ్చి అంచెలంచెలుగా ఎదుగుతూ పలువురు ప్రశంసలు పొందుతూ ప్రభుత్వ ప్రైవేటు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొంటూ రాష్ట్ర జాతీయ కార్యక్రమాల్లో గణతంత్ర దినోత్సవంలో పాల్గొని తన మహిళ డప్పు బృందంతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి ప్రభుత్వ సత్కారాలు పొందుతూ అవార్డులు పొందుతూ చిన్న మారుమూల గ్రామం నుండి ఢిల్లీ వరకు ఎదిగిన డప్పు సతీష్ కు ప్రపంచ జానపద దినోత్సవం పురస్కరించుకొని మన మండలానికి చెందిన యువ కెరటం నేటి యువతరానికి ఎంతో ఆదర్శంగా నిలిచారు. తను ఒక ఏర్పాటు చేసుకొని అకాడమీ ద్వారా పలువు ప్రదర్శనలి స్తున్నారు

## జానపద ప్రతిభ ప్రశంస పత్రం అందుకున్న పిన్నింటి కీర్తిప్రియ



**కొమురవెల్లి అక్షిత న్యూస్ :**

కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం కూతురు పిన్నింటి కీర్తిప్రియ గురువారం రాత్రి హనుమకొండలో పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా అందరి టీవీ అంజలి మీడియా మరియు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరుగల్లు జానపద కళా శిఖరాలు దివంగత శంకరన్న సారంగపాణి యాదిలో జరిగిన జానపద జాతరలో పిన్నింటి కీర్తి ప్రియ అద్భుతమైన జానపద గీతాలు ప్రదర్శనతో అందరిని ఆకట్టుకోగా 2025 ఉత్తమ జానపద ప్రతిభ పురస్కారం కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత ప్రభుత్వ సాంస్కృతిక సలహా మండలి సభ్యులు పసునూరి రవీందర్ సినీగేయ రచయిత వరంగల్ శ్రీనివాస్ ప్రజా గాయకులు వల్లంపట్ల నాగేశ్వర్ రావు గిద్దెగళం గిద్దె రాంనర్సయ్య ధారా దేవేందర్ అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త గోల్కొండ బుచ్చన్న,తాళ్ల సునీల్,జూపాక శివ,పిన్నింటి రత్నం,గట్టగల్లసంజీవ, మూడవత్ సంజీవ నాయక్, తదితరులు పాల్గొన్నారు.ఈ పురస్కారం రావడంపట్ల గ్రామ ప్రజలు మండల జిల్లా కవులు కళాకారులు కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయాలి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి**

తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14 స్మారకోపన్యాసం హైదరాబాద్ లో జరగబోతుంది.కావున తెలంగాణ, ప్రజాస్వామికులందరూ జయప్రదం చేయాలని స్థానిక విజేత డిగ్రీ కళాశాలలో కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు హరి, కళాశాల ప్రిన్సిపాల్ సార్ ధనుంజయ , వైస్ ప్రిన్సిపాల్ మధు,చారి, యాదయ్య, దుర్గయ్య, ప్రభాకర్, శ్రీనివాస్ చారి, రమేష్,వాసు, వీరయ్య లు పాల్గొన్నారు

## సౌమ్య విద్యామందిర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



**చిట్యాల, అక్షిత ప్రతినిధి:**

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి సౌమ్య విద్యా మందిర్ లో బోనాల పండుగ ఉత్సవాలను పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, తమ ఇళ్ల నుంచి ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలను తలపై ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. అనంతరం విద్యార్థులు శివసత్తుల పూనకాలు, పోతరాజు విన్యాసాల ప్రదర్శనలు, డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ముత్యాలమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బోడిగే రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు ఆనంది, వర్షిత, జ్యోతి, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మండల పట్టణ కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ దవాఖానల్లో చికిత్స పొందిన నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన 105 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన రూ.42 లక్షల 9 వేల విలువగల చెక్కులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



www.aakshitha.com
People's voice అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

**అధికారం అండతో అన్ని వ్యవస్థలు గుప్పిట్లోకి.. మీడియా అతీతమేమీ కాదు. తొలుత పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని అన్ని చక్క పెట్టుకోవడం... సామ, దాన, దండ, బేదోపాయాలు వినియోగించి అన్ని వ్యవస్థలను లొంగ దీసుకోవడం పరిపాటిగా మారింది. దారిలోకి రాని వ్యవస్థలపై అధికార బలంతో ఉక్కుపాదం మోపి నిరంకుశంగా వ్యవహరించి అంతా చక్కబెట్టుకోవడంలో రాజకీయపక్షాలు అందెవేసిన చెయ్యి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారు.**

# పత్రికలపై ప్రకోపం

అధికారం అండతో అన్ని వ్యవస్థలు గుప్పిట్లోకి.. మీడియా అతీతమేమీ కాదు. తొలుత పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని అన్ని చక్క పెట్టుకోవడం... సామ, దాన, దండ, బేదోపాయాలు వినియోగించి అన్ని వ్యవస్థలను లొంగ దీసుకోవడం పరిపాటిగా మారింది. దారిలోకి రాని వ్యవస్థలపై అధికార బలంతో ఉక్కుపాదం మోపి నిరంకుశంగా వ్యవహరించి అంతా చక్కబెట్టుకోవడంలో రాజకీయపక్షాలు అందెవేసిన చెయ్యి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. పత్రికలపై ప్రకోపం పెంచుకుని కన్నెర్ర చేసే పరిస్థితి నెలకొంది. అహంకారం పతన హేతువు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కేసిఆర్, జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కేసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కేసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జగన్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికి రాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమ గతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమ వైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళు ...వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కేసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కేసిఆర్‌కు ముందు సీఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజా యుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కేసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించలేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరువాత అటు కేసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పుల కుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ, ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా

చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుంటారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటు కుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వామ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని,







వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమ పనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలా కాకుండా నాయకులు తమ అహంకాన్ని వీడకపోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకొని ప్రజా స్వామ్య పరిరక్షణకు కాసింత చోటివ్వాల్సిన అవసరమెంతైనా ఉంది.

## గణేష్ ఉత్సవాలను ప్రజలంతా సోదర భావంతో జరుపుకోవాలి

**కల్లూరు ఏసిపి రఘు**



**సత్తుపల్లి ,అక్షిత న్యూస్ :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని మత సంఘాల పెద్దలను ఆహ్వానించి రాబోయే గణేష్ ఉత్సవాలను జరుపుకోవడానికి ప్రజలందరూ కలిసిమెలిసి సోదర భావంతో సామరస్య వాతావరణం లో జరుపుకోవాలని సత్తుపల్లి ఏసిపి రఘు పేర్కొన్నారు. శుక్రవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసినటువంటి గణేష్ ఉత్సవ అవగాహన కార్యక్రమంలో కల్లూరు ఎసిపి రఘు కార్యక్రమానికి హాజరైనటువంటి అన్ని మత సంఘాల వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ వారిని నవరాత్రులు జరుపబడే గణేష్ ఉత్సవ మండపాల్లో విద్యుత్ పరంగా శబ్ద కాలుష్యపరంగా ట్రాఫిక్ ముఖ్యంగా వయసు పైబడిన వృద్ధులు చిన్న పిల్లలు మహిళలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అసౌకర్యం గాని ఇబ్బందులు కానీ కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు .గణేష్ నిమజ్జన సమయంలో యువ భక్తులు ఓపిక సంయమనం పాటించాలని గణేష్ నిమజ్జనం వద్ద నీటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలను రక్షించడానికి సిద్ధంగా ఉంటారని ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాబోయే గణేష్ ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడానికి అన్ని మతాలవారు సహకరించాలని సోదర భావంతో సామరస్య ధోరణిలో గణేష్ ఉత్సవాలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సబ్ ఇన్స్పెక్టర్లు ప్రదీప్ అశోక్ లు పోలీసు సిబ్బంది తోట గణేష్ కమల్ పాషా గ్రాండ్ మౌలాలి ఖలీల్ నాగుల్ మీరా గఫార్ ఖాన్ అబ్దుల్లా షరీఫ్ సలీం ఆబిద్ యూనస్ యాకుబ్ పాషా చికెన్ సలీం ప్లాట్స్ పాషా గణేష్ మాల ధారణ స్వాములు సత్తుపల్లి పట్టణంలోని చర్చి పాస్టర్లు మసీదు కమిటీ పెద్దలు గణేష్ భక్తులు పాల్గొన్నారు

## మహేష్ కుటుంబానికి దాతల ఆర్థిక సాయం



**శాలిగౌరారం ఆగస్టు 22 అక్షిత న్యూస్:**

ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న శాలిగౌరారం నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు, కబడ్డీ క్రీడాకారుడు బందారు మహేష్ చిత్ర పటానికి పూల మాల వేసి పలువురు ఆర్థిక సాయం చేశారు.రిటైర్డ్ వ్యాయమ పీడీ విజయ్ కుమార్ 35 వేల రూపాయలు,పిఆర్ టి యు శాలిగౌరారం మండల శాఖ తరపున 22వేల 300, శాలిగౌరారం లయన్స్ క్లబ్ సభ్యులు 21వేల500,రామగిరి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు నిమ్మల మధు,మహేష్ క్లాస్ మెంట్ 2011-12 బ్యాచ్ విద్యార్థుల బృందం 12,500, 2004-2005 శాలిగౌరారం జడ్పి స్కూల్ బ్యాచ్ విద్యార్థి బృందం 12,500,పవన్ సాయి హాస్పటల్ ఎం డి ఆలేటి శ్రీనివాస్ 10 వేలు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బోల్లేపల్లి స్వామి గౌడ్ 10 వేలు,గౌడ సంఘం అధ్యక్షులు కుంభం నర్సింహా 10 వేలు ఇంకా స్నేహితులు, బంధుమిత్రులు ఆర్థిక సాయం చేశారు.

## ఆగస్టు 7 నుండి 25 వరకు వాడవాడలా ఘనంగా

# బీపి మండల్ జయంతి ఉత్సవాలు

**రాగం నాగేందర్ యాదవ్, బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ప్రముఖ బీసీ నాయకులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. బీపీ మండల్ ఆశయాన్ని సాధిస్తాం బిపి మండల్ సిఫార్లను వెంటనే అమలు చేయాలి అని నినాదాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా బీపీ మండల్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యా వైద్యం ఆరోగ్యం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు లక్షలు లక్షలు రూపాయలు చెల్లించలేరు. బీపీ మండల్ అమరహే నినాదాలతో మనకు సామాజిక రాజకీయ న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు.మనదేశం లో పేదలు ఆకలి చావులతో ఆత్మహత్యలతో ముఖ్యంగా వ్యవసాయ దారులు కుటుంబాల ఆత్మహత్యలు పెరిగిపోయినవి. పేదరిక నిర్మూలనలో భాగంగా పేదలకు న్యాయం జరగాలంటే రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా వైద్య అన్ని విధాల న్యాయం జరగాలంటే అధికారమే ముఖ్యం. అధికారం సాధించుకుందాం. మన ఐకమత్యమే మనకు బలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మనమందరం మన ఓట్లు మనం వేసుకుంటే గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు 70 శాతం సీట్లను వార్డ్ మెంబర్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు మనమే గెలుచుకుంటా మని గంటపథంగా తెలియజేశారు. మనం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. బీసీలందరూ కుల సంఘాలను అన్ని విధాల అందర్నీ కలుపుకొని మన ఓట్లు మనం వేసుకోవాలని కేవలం 7. 8 శాతం ఉన్న ఈ అగ్రవర్ణాలు మనల్ని పరిపాలించడమేంటి ప్రజాస్వామ్యంలో మెజార్టీగా ఉన్న మనం మన ఓట్లు మనం వేసుకుంటే అధికారం మనకే హస్తగతం అవుతుంది అని అన్నారు.ప్రత్యేకంగా కొత్త కొత్త సంక్షేమ ఫలాలని ఎంగిలి మెతుకులుగా విసురుతున్నారు. కొత్త విధానాలతో అగ్రవర్ణాలు మనల్ని బానిసలుగా చూస్తూ డబ్బు ఆశ పదవులు ఎర వేసి రకరకాల ఆశలు చూపి మనల్ని ఆడుకొని వాడుకొని విసిరేస్తున్నారు. బీసీలరా ఏకంకండి.పేద లైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ లందరూ అర్థం చేసుకొని మీరు ఏకం కావాలి అగ్రవర్ణాల ఎంగిలి మెతుకుల కోసం ఆశపడరాదు. మీరు అమ్ముడు పోరాదు మన ఓటు మనం వేసుకొని రాజ్యాధికారం సాధిద్దాం మన సమస్యలను ముఖ్యంగా పేదరిక నిర్మూలనను విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అసలైన అన్ని సమస్యలను తీర్చుకుందాం అని పిలుపునిచ్చారు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తమ సందేశంలో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు బహుజన రాజ్యం రావాల్సిందే దానికి సమయం ఆసన్నమైంది ఇన్నాళ్లు మనలో చదువు లేక జ్ఞానం లేక రాజకీయ అవగాహన లేక వెనుకబడి ఉన్నాం.ఇప్పుడు అందరిలో చైతన్యం వచ్చింది అందరూ ఏకం కావాలి అని ఈ బీసీ ఉద్యమాన్ని కొనసాగించండి. నాసహయ సహకారాలు ఎల్లవేళలా తప్పక ఉంటున్నాయని ఆయన తెలియజేయడం జరిగింది ముఖ్యంగా రాబోయేది బీసీల రాజ్యమే అని ఆయన పేర్కొన్నారు. నా వద్దకు విద్య వైద్యం ఎలాంటి సమస్య తీసుకొని వచ్చిన శాయాశక్తుల మీ అందరికీ నేను సహకరించి సహాయం చేస్తానని ఈ బీసీ ఉద్యమంలో ఎప్పుడు కూడా నా మద్దతు ఉంటుందని చెప్పడం జరిగింది. ఇందులో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో పాటు బీసీ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేర్లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ప్రధాన కార్యదర్శిబి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘంఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ , ఆర్టీసీ సురేష్ యాదవ్, వడ్డెర సంఘం కిషోర్, పద్మశాలి సంఘం అశోక్, రజక సంఘం రాజేష్, విశ్వకర్మ సంఘం హరి చారి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, సైదులు యాదవ్, మణికంఠ, మహిళా మండలి ఈ అమ్మాయి జి అధ్యక్షురాలు సంగమ్మ,విజయలక్ష్మి కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు, శేరిలింగంపల్లి అధ్యక్షురాలు లలితారాణి, మహిళామణులు అభిమానులు పెద్దలు బీసీ నాయకులు అందరు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించడం జరిగింది.

## ఊరురా పనుల కార్యక్రమం

**కొమురవెల్లి అక్షిత న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వ చేపట్టినటువంటి ఊరు రా పనుల కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో పనుల జాతర లో భాగంగా ప్రతి గ్రామం నుండి కనీసం ఒక పని తీసుకొని ప్రారంభించుట లేదా ఫౌండర్ ఫౌండేషన్ స్టోన్ వేయుట చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు. అట్టి ఆదేశాల మేరకుమండలంలోని 11గ్రామపంచాయతీలయందు 11 పనులు.10 లక్షల 30 వేలరూపాయలకు సంబంధించి పనులు ప్రారంభించడం జరిగినది. ఇట్టి పనులను ఈజీఎస్ నుండి తీసుకోవడం





జరిగినది.కావున ఇట్టి విషయాన్ని తమకు ప్రచురణ నిమిత్తం తెలియజేయడమైనది.ఇట్టి కార్యక్రమంలో కొమురవెల్లి ఎంపీడీవో,సంబంధిత స్పెషలాఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్, పిఎసిఎస్ చైర్మన్, చేర్యాల గ్రామపంచాయతీ సెక్రటరీలు, గ్రామ ప్రజలు అందరూ కూడా పాల్గొనడం జరిగినది. అలాగే గురువన్నపేట గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ గ్రామ కార్యదర్శి ఇరువురితో కలిసి గ్రామ గౌడ సంఘం స్థలంలో ఈత మొక్కలు నాటారు. వీరి వెంట ఫీల్డ్ అసిస్టెంట్,వివోఏలు గ్రామ ప్రజలు గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

## అర్హులకే ప్రమోషన్లు ఇవ్వాలి

**వరంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో లంచాలకు తావులేని సీనియారిటీకి అవకాశం కల్పించాలి**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో అనర్హులకు అడ్డగోలు ప్రమోషన్లు ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించని ప్రాజెక్ట్ అధికారులు తమకు ఇష్టం వచ్చినట్టుగా నచ్చిన వారికి డబ్బులు ఇచ్చిన వారికి ప్రమోషన్లు ఇస్తూ సీనియారిటీ ఉన్నవారికి మొండి చేయి చూపిస్తున్న వైనం ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సీనియారిటీ లిస్టును తారుమారు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు లంచంగా ఇచ్చిన వారికి కోరుకున్నచోట ప్రమోషన్లు ఇస్తున్న వైనం వరంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న అక్రమ ప్రమోషన్లు లంచాల పైన ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యసారథ తక్షణమే వరంగల్ ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న అక్రమాలపై న్యాయవిచారణ జరిపి సీనియారిటీ లిస్టు ప్రకారం అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని ఆయాలు టీచర్లు కోరుతున్నారు.

ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఆదేశాలు తుంగలో తొక్కి తమకు నచ్చిన వారికి ప్రమోషన్లు ఇచ్చేందుకు ఒక్కరోజులోనే జీవోను మార్చి ప్రమోషన్లు చేపడుతున్న ఉన్నతాధికారులపై విచారణ చేపట్టి అసలైన సీనియారిటీ ప్రకారం ఉన్నవారికి ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు కాకుండా డబ్బులు ఇచ్చిన వారికే కోరుకున్న చోట ప్రమోషన్లు ఇచ్చినట్లయితే న్యాయపోరాటం చేస్తామని బాధితులు వాపోతున్నారు.

# సూపర్ ఫిట్‌గా కోహ్లీ, రోహిత్..

### వరల్డ్ కప్‌లో ఆడడం ఖాయం..!

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మళ్లీ బ్లూ జెర్సీతో మైదానంలోకి దిగితే చూడాలనుకుంటున్నారు అభిమానులు. టీ20, టెస్టులు.. ఈ రెండు ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ వన్డేల్లో చెలరేగేందుకు సిద్ధమవుతున్నారు. అయినా సరే ఈ ఇద్దరికీ వచ్చే వన్డే వరల్డ్ కప్‌లో చోటు దక్కడంపై సందేహాలు వెలిబుచ్చుతున్నారు కొందరు. కుర్రాళ్లు దూసుకొస్తున్న నేపథ్యంలో మెగా టోర్నీలో 'రోకో'కు ఛాన్స్ కష్టమే అని





మాజీలు సైతం అభిప్రాయ పడుతున్నారు.

కానీ.. అనుభవజ్ఞులైన కోహ్లీ, హిట్‌మ్యాన్ వరల్డ్ కప్‌లో ఆడితే టీమిండియాకు తిరుగుండదని అంటున్నాడు రాస్ టేలర్. 'కోహ్లీ, రోహిత్‌లను చూడండి.. ఇప్పటికీ చాలా ఫిట్‌గా ఉన్నారు. వయసు పైబడుతున్నా తమ బ్యాట్ పవర్ చూపిస్తూ పరుగులు సాధిస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఎన్నో రికార్డుల బద్ధలు కొట్టిన ఈ ఇద్దరు ఇంకా ఏం కోరుకుంటున్నారో వాళ్లకు మాత్రమే తెలుసు. ఇద్దరూ తండ్రులయ్యారు. క్రికెట్ కోసం కుటుంబం, పిల్లలకు చాలారోజులు దూరంగా ఉంటున్నారు. ఆటపట్ల వాళ్లకున్న చిత్తశుద్ధి ప్రపంచానికి తెలుసు. భారత క్రికెట్‌కు కూడా విరాట్, రోహిత్ చాల సేవ చేశారు. అందుకే ఈ దిగ్గజ ఆటగాళ్లు 2027 వన్డే వరల్డ్ కప్ స్క్వాడ్‌లో ఉండాలని కోరుకుంటున్నా' అని న్యూజిలాండ్ వెటరన్ వెల్లడించాడు.

### ఏడాది వరకూ ఫిట్‌గా ఉంటారా?

నిరుడు పొట్టి వరల్డ్ కప్, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకమైన రోహిత్, కోహ్లీలు సంయుక్తంగా వన్డే వరల్డ్ కప్ మాత్రం గెలవలేదు. 2011లో వన్డే వరల్డ్ కప్ గెలుపొందిన జట్టులో కోహ్లీ సభ్యుడు కాగా.. రోహిత్ మాత్రం మిస్ అయ్యాడు. రెండేళ్ల క్రితం అతడి సారథ్యంలో భారత్ ఫైనల్ చేరినా ట్రోఫీని అందుకోలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్ల విజృంభణతో ఆదిలో తడబడిన రోహిత్ సేన భారీ స్కోర్ చేసినా.. ట్రావిస్ హెడ్ మెరుపు సెంచరీతో ఆసీస్ ఆరోసారి విశ్వ విజేతగా నిలిచింది. సో.. 2027లో వన్డే ప్రపంచ కప్‌తో కెరీర్ ముగించే ఆలోచనతో ఉన్నారిద్దరూ. కానీ.. మరో ఏడాది వరకూ ఫిట్‌గా ఉంటారా? సెలెక్టర్లు వీళ్లకు చాన్స్ ఇస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

## పదకొండు మంది ఆర్సీబీ వారసత్వంలో భాగం..

### వాళ్ల కుటుంబాలను గౌరవిస్తాం!

**బెంగళూరు:** తొక్కిసలాట.. ఆపై పోలీసు కేసుతో చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు బ్రేక్ పడింది. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ఇప్పటికే మహారాజా టీ20 లీగ్ ఆతిథ్యాన్ని కోల్పోయిన చిన్నస్వామి మైదానం నుంచి మహిళల వరల్డ్ కప్ మ్యాచ్‌లు తరలిపోయాయి. ఓవైపు చిన్నస్వామి స్టేడియం ప్రతిష్ట దిగజారుతుండగా.. మరోవైపు ఆర్సీబీకి చెడ్డ పేరు వస్తున్న ఈ సమయంలో ఆర్సీబీ డైరెక్టర్ మో బొబత్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

తొక్కిసలాటలో మృతి చెందిన వాళ్లను తమ వారసత్వంగా పరిగణిస్తామని.. వాళ్లను, వాళ్ల కుటుంబాన్ని ప్రత్యేకంగా గౌరవిస్తామని తెలిపాడు బొబత్. తొక్కిసలాటలో మరణించిన పదకొండుమందికి ప్రత్యేక గౌరవం కల్పించాలని శుక్రవారం ఆర్సీబీ యాజమాన్యాన్ని కోరాడు. తమ జట్టు విజయంతో కోసం నిరీక్షించి.. తీరా విక్టరీ పరేడ్‌లో పాల్గొనేందుకు వచ్చి మృత్యుఒడికి చేరిన వారిని తమలో ఒకరికి గుర్తిస్తున్నట్టు చెప్పాడు బొబత్.



'క్రికెట్, ఐపీఎల్ మ్యాచ్‌లు ఎంతో థ్రిల్ పంచుతాయి. మమ్మల్ని ఎల్లప్పుడూ ప్రోత్సహించే అభిమానులు మాకు అతిపెద్ద ఆస్తి. బెంగళూరు ఫ్రాంచైజీ ఐపీఎల్ కప్ గెలుపొందాలని వీళ్లందరూ 18 ఏళ్లుగా ఎదురుచూశారు. వాళ్లందరి కోసం మా జట్టు ట్రోఫీ సాధించింది. కానీ, దురదృష్టవశాత్తూ.. తొక్కిసలాటలో 11 మంది మరణించడం బాధాకరం. ఆ పదకొండు మందిని.. వాళ్ల కుటుంబాలను మేము గుర్తిస్తాం. ఆర్సీబీకి వీరాభిమానులైన వారి జీవితాన్ని మా ఫ్రాంచైజీ చరిత్రలో భాగం చేస్తాం. ప్రతి జట్టుకు ఒక స్టోరీ.. వారసత్వం ఉంటుంది. అలానే మాకూ ఈ అభిమానులతో ముడిపడిన స్టోరీ ఉంది. అందుకే వీళ్లను గౌరవించాలనుకుంటున్నాం' అని బొబాత్ తెలిపాడు.

## జట్టులో చోటు లేదు..

### బెంచ్ మీద ఉండలేకనే వీడ్కోలు పలికాను..!

**న్యూఢిల్లీ:** భారత మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ వీడ్కోలు పలికి నెలలు కావొస్తోంది. కీలకమైన ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో అతడు ఉన్నపళంగా రిటైర్మెంట్ వార్తతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. టీమిండియా స్పిన్ యూనిట్‌కు పెద్దన్నలా వ్యవహరించే అశ్విన్.. అంత తొందరగా నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన పరిస్థితులు అంతుచిక్కలేదు. ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్ మాత్రమే ఆడుతున్న యశ్ తాజాగా తన వీడ్కోలుపై మౌనం వీడాడు.

కొన్ని కారణాల వల్లనే తాను అర్ధాంతరంగా ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే తన అంతర్జాతీయ కెరీర్‌ను ముగించాల్సి వచ్చిందని యశ్ తెలిపాడు. యూట్యూబ్ సిరీస్ కుట్టి స్టోరీస్‌లో వీడ్కోలు పలకడానికి కారణం ఏంటి? అని రాహుల్ ద్రవిడ్ అడిగిన ప్రశ్నకు ఈ వెటరన్ క్రికెటర్ ఆసక్తికర సమాధానం చెప్పాడు.

నిరుడు 2024 డిసెంబర్‌లో హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు అశ్విన్. సిరీస్ మధ్యలోనే దిగ్గజ స్పిన్నర్ అలా వైదొలగడం పలు సందేహాలకు తావిచ్చింది. కొన్ని నెలలుగా మౌనంగా ఉన్న అతడు ఎట్టకేలకు



ఓపెన్ అయ్యాడు. 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు ముగిసిన తర్వాత వీడ్కోలు బాంబ్ పేల్చాడు. సమయం రాగానే వీడ్కోలు పలకాలని అనుకున్నా. నేను జీవితంలో ఏ దశలో ఉన్నాను? అని ఆలోచించాను. నాకు వయసైపోతుందని గ్రహించాను. స్క్వాడ్‌తో పాటు విదేశీ పర్యటనలకు వెళ్లడం వరకూ బాగానే ఉంటుంది. కానీ, పదకొండు మందిలో లేకుండా ఎక్కువ రోజులు బెంచ్‌మీద కూర్చోవడం ఎంతో బాధిస్తుంది. నాకూ అదే పరిస్థితి ఎదురైంది. సో.. ఇక నా కెరీర్ ముగించేందుకు సమయం వచ్చిందని అర్ధమైంది. అందుకే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలోనే ప్రకటన చేశాను' అని అశ్విన్ పేర్కొన్నాడు.

అంతేకాదు కుటుంబంతో గడపాలనే ఆలోచన కూడా వీడ్కోలు నిర్ణయానికి ఒక కారణమని ఈ స్పిన్ దిగ్గజం అన్నాడు.




## బిజినెస్ Business

# ఫాక్స్‌కాన్‌లో మళ్లీ అదే సీన్..

### భారత్ నుంచి వందలాది చైనా ఇంజినీర్లు వెనక్కి!

**భారత్ నుంచి మరో 300 మంది చైనా ఇంజినీర్ల వెనక్కి**

**ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ యుజాన్ టెక్నాలజీ నిర్ణయం**

**నెలల వ్యవధిలో ఇలా జరగడం ఇది రెండోసారి**

**ఐఫోన్ 17 సిరీస్ పనులు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం**

**భవిష్యత్తులో తైవాన్ నుంచి ఇంజినీర్లను తెచ్చేందుకు కంపెనీ సన్నాహాలు**

**న్యూఢిల్లీ:** యాపిల్ ఐఫోన్ల కాంట్రాక్ట్ తయారీదారు ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ యుజాన్ టెక్నాలజీ భారత్‌లో పనిచేస్తున్న 300 మంది చైనా ఇంజినీర్లను వెనక్కి పిలిపించింది. కొద్ది నెలల వ్యవధిలో ఈ చైనా ఇంజినీర్లను వారి స్వదేశానికి పంపిన విషయం తెలిసిందే. తాజాగా మరో 300 మందిని వెనక్కి పిలవడంతో పాటు, భారత్‌కు కొత్తగా రావాల్సి ఉన్న మరో 60 మంది ఇంజినీర్ల ప్రయాణాన్ని కూడా రద్దు చేసినట్లు 'ఎకనామిక్ టైమ్స్' నివేదించింది. ఈ విషయాన్ని కంపెనీ ఇప్పటికే భారత ప్రభుత్వానికి తెలియజేసినట్లు సమాచారం.

ఒకవైపు భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయని వార్తలు వస్తున్న సమయంలో ఫాక్స్‌కాన్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు, భారత్‌లో పెట్టుబడులు, కార్యకలాపాలపై ఒక నివేదిక సమర్పించాలని కోరినట్లు కూడా తెలుస్తోంది.

అయితే, చైనా ఇంజినీర్లను వెనక్కి పంపడం వల్ల భారత్‌లోని స్థానిక కార్యకలాపాలపై తక్షణ ప్రభావం ఏమీ ఉండబోదని కంపెనీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా,




తరహా పరిణామం చోటుచేసుకోవడం ఇది రెండోసారి. యాపిల్ ఐఫోన్ 17 సిరీస్ తయారీ పనులు సమీపిస్తున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో జులై 2న కూడా ఫాక్స్‌కాన్ దాదాపు ఇంతే సంఖ్యలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కంపెనీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా తైవాన్ వంటి ఇతర దేశాల నుంచి నిపుణులైన ఇంజినీర్లను భారత్‌కు రప్పించేందుకు స్థానిక యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# భారీ నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

### అమెరికా ఫెడ్ ఛైర్మన్ ప్రసంగంపై ఇన్వెస్టర్లలో ఆందోళన

**సెన్సెక్స్ 693 పాయింట్లు, నిఫ్టీ 213 పాయింట్లు పతనం**

**డాలర్‌తో పోలిస్తే 25 పైసలు బలహీనపడిన రూపాయి**

**బ్యాంకింగ్, ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి**

**ముంబై:** ఆరు రోజుల పాటు లాభాల్లో పరుగులు పెట్టిన దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ ప్రసంగానికి ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించడంతో సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి వెల్లువెత్తింది. దీంతో గత మూడు రోజులుగా ఆర్జించిన లాభాలను మార్కెట్లు ఒక్కరోజే కోల్పోయాయి.

ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 693.86 పాయింట్లు నష్టపోయి 81,306.85 వద్ద స్థిరపడింది. ఉదయం 81,951.48 వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్, రోజంతా అమ్మకాల ఒత్తిడితో 81,291.77 వద్ద ఇంట్రా-డే కనిష్ఠాన్ని తాకింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 213.65 పాయింట్లు దిగజారి 24,870.10 వద్ద ముగిసింది.



దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. నిఫ్టీ బ్యాంక్ 1.09 శాతం, ఫైనాన్షియల్ సర్వీసెస్ 0.96 శాతం, ఎఫ్ఎంసీజీ 1 శాతం, ఐటీ 0.79 శాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్ లో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా బలహీనపడింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో రూపాయి విలువ 25 పైసలు క్షీణించి 87.50 వద్ద ముగిసింది.

రష్యాకు వ్యతిరేకంగా భారత్‌పై అమెరికా వాణిజ్య సుంకాలను వ్యూహాత్మకంగా ప్రయోగిస్తుండడం వంటి ఆందోళనలు కూడా సంస్థాగత ఇన్వెస్టర్లను ప్రభావితం చేసినట్టు తెలుస్తోంది. ముడిచమురు ధరలు, ప్రపంచ పరిణామాలు కూడా సమీప భవిష్యత్తులో మార్కెట్లను నిర్దేశించే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్..

### ఉద్యోగ నియామకాలు చేపట్టిన సంస్థ..!

**న్యూఢిల్లీ:** చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఇందులో భాగంగానే ఇటీవలే 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు మంచి డిమాండ్ దృష్ట్యా భారత వినియోగదారులకు చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తెచ్చింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో తన తొలి ఆఫీస్‌ను ఓపెన్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

ఈ ఏడాది చివరికల్లా దేశరాజధాని న్యూ ఢిల్లీలో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చాట్ జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపాయి. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. మరోవైపు భారత్‌లో ఏఐకి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మాన్




అన్నారు. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటు చేయడం, ఆ మిషిన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు ఇది తొలి మొట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మాదాసు బాలకృష్ణ

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎస్ఎల్ఎన్ చైర్మన్ అండ్ ఎండి మాదాసు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషితమైన నీటిని వాడు రోగాల బారిన పడకుండా, శుద్ధి చేసిన నీటిని, వాటర్ ప్లాంట్ ద్వారా అందించే మిలరల్ వాటర్ ను సద్వినియోగం చేసుకొని మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గ్రామ గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాదాసు విజయ కుమార్, స్రవంతి, గ్రామ పెద్దలు పి. యాదమ రెడ్డి, నర్సిరెడ్డి, టి. వెంకట్, ఎం. మల్లయ్య, ఎం. కిష్టయ్య, ఎం బాలనర్సయ్య, బంగారి కనకయ్య, ఎం యాదయ్య, డి సత్యం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎం రాకేష్, టి బాలరాజ్, వై మల్లయ్యి, బుద్ధి చంద్రయ్య, జయ రాములు, మాదాసు వజ్రమ్మ, పోశయ్య, డి లక్ష్మయ్య, డి లక్ష్మి, ఎం నర్సింహులు, డి నాగరాజు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మవారికి సామూహిక కుంకుమార్చన

**నంగునూరు,అక్షిత ప్రతినిధి:**



తిమ్మాయిపల్లి గ్రామంలో రెడ్డి సంఘం, మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మ వారి ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో సామూహిక కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి శుక్రవారం రోజు అమ్మవారి కుంకుమ పూజ, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళల మా గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో మహిళలు,రెడ్డి సంఘ సభ్యులు, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దారుగా భాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారెడ్డి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



నడిగూడెం మండలం నూతన తహశీల్దార్ గా రామకృష్ణారెడ్డి తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్నా తహశీల్దార్ సరిత మునగాల మండలానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ మాట్లాడుతూ మండలాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కు రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# గ్రామంలో పనుల జాతర ప్రారంభం




**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని పనుల పండుగ జాతర సందర్భంగా చేర్యాల మండలం లోని ( ఆకునూర్, పెద్దరాజుపేట, కడవేరుగు, పోతిరెడ్డిపల్లి, వేచరేణి) గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పనుల కింద 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది. పనుల పండుగ సందర్భంగా నూతనంగా వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి తో కలిసి నూతనంగా ప్రభుత్వం నుండి సాంక్షన్ అయిన 10 లక్షల రూపాయల షెడ్డు లకు, పలు గ్రామాలలో షెడ్ లకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొమురవి మాట్లాడుతూ చేర్యాల మండలానికి సాంక్షన్ కు సహకరించిన, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు , రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి చేర్యాల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,డేవిడ్, మంతపురి లక్ష్మణ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**చిట్యాల, అక్షిత ప్రతినిధి:**

శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు మరియు పాలకవర్గ సభ్యులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన 108 లీటర్ల ఆవుపాలతో అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సిఐ నాగరాజు డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య గుడిపాటి లక్ష్మీనరసయ్య, ఎద్దులపురి కృష్ణ, పాటి మాధవరెడ్డి, హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య, జిట్ట రవి, ఆలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, జిట్ట సాయిలు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి బీటి రోడ్ నిర్మాణంకు కృషి

**మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.**

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.**

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



ప్రతి గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయుటకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని కేశవాపురం నుండి వల్లాపురం వరకు సిఆర్ఆర్ నిధులు 2.2 కోట్ల రూపాయలతో చేపడుతున్న బీటీ రోడ్ పెండింగ్ పనులకు, నారాయణపురం నుండి కాగిత రామచంద్రపురం వరకు సిఆర్ఆర్ నిధులు 3.2 రూపాయలతో నూతనంగా చేపడు తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయమే ధ్యేయంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ గురువారెడ్డికి సూచించారు.

ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, ఆర్డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, ఎంపీడీవో మల్సూర్ నాయక్, పంచాయతీరాజ్ డిఇ రఘు, ఏఈ లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు నలిని వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు,గోసుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, దేవబత్తిని రమేష్ ప్రసాద్,దున్నా శ్రీనివాస్,మొక్కా బిక్షపతి, రామిని విజయవర్ధన్ రెడ్డి,పందిరి వెంకటరెడ్డి, నాగిరెడ్డి వీరారెడ్డి,అట్లూరి నాగేందర్ రెడ్డి,గడ్డం మల్లేష్ యాదవ్, పల్లా వెంకటరెడ్డి,కాసాని శివలింగం, కిన్నెర సాయి బాబా,నాగిరెడ్డి వెంకటరెడ్డి,బోళ్ల నరసింహారెడ్డి,నాగిరెడ్డి గోపికృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొనారు.

# పల్లెల ప్రగతికి కృషి

**ఉపాధితో మౌళిక సదుపాయాల కల్పన**

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశాల వారిగా పల్లె జాతర పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించి, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతు ందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. పల్లె జాతర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో రూ. 12 లక్షలతో నిర్మించబోయే అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన, రూ. 5 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఆయన శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, మౌళిక వసతుల కల్పన విస్తరణ లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్, మిషన్ పథకాల కింద పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పల్లె జాతర పేరటి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్రెడ్డి, ఎంపీడీఓ సంధ్య, షాబాద్ దర్శన్, హన్మంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షత పై పోలీసులు చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, అక్షిత ప్రతినిధి:**




చిట్యాల పట్టణ కేంద్రంలో రెండు వర్గాల మధ్య తలెత్తిన కుల వివక్షత కు సంబంధించి పోలీసులు తక్షణమే స్పందించి దానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశాడు. శుక్రవారం చిట్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం చిట్యాల పట్టణ కేంద్రాల్లో యాదవ, మాదిగ వర్గాలకు సంబంధించి తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివాన అవుతుందని దీనివల్ల తీవ్ర పరిణామాలు సంభవించి ఒక వర్గంపై మరో వర్గం భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో గురువారం జరిగిన బోనాల ఉత్సవాలలో భాగంగా మాదిగ యువకుడిపై యాదవ వర్గం దాడి చేసి గాయపరిచిన సంఘటనే నిదర్శనం అన్నారు. అంతేకాకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను ఎవరిని కూడా తమ కార్యాలకు, అవసరాలకు ఉపయోగించు కోకూడదని వారితో ఎలాంటి సేవలు పొందకపోవడమే కాకుండా వారితో ఎలాంటి వ్యక్తిగత సంబంధాలు కూడా కలిగి ఉండకూడదని వారిని పూర్తిగా వెలివేస్తున్నట్లు యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు తీర్మానం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి కొంతమంది వ్యక్తుల వల్లే కుల వివక్షత పెరిగి తీవ్ర పరిణామాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. గత కొద్ది రోజులుగా చిట్యాల పట్టణ కేంద్రంలో రెండు వర్గాలకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో పరిస్థితులు దాపురించాయని, వెంటనే దీనిపై స్థానిక పోలీసులు చర్యలు తీసుకొని ఇరు వర్గాలతో మాట్లాడి కుల వివక్షత పై ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులను వారికి వివరించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన చిట్యాల పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వంటెపాక కృష్ణ, మండల అధ్యక్షుడు బొడ్డు బాబురావు, రాష్ట్ర నాయకుడు గాదే ఎల్లేష్, బోడ శీను తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**



వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో వనపర్తి మండల గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుపతయ్య గౌడ్‌ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కాటమోని శరత్ గౌడ్, కె. ఖాసీం గౌడ్‌లను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.జి. అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా, కె. రవీందర్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, కాట గౌని శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బి. శ్రీనివాస్ గౌడ్, ఆర్. రాములు గౌడ్‌లను గౌరవాధ్యక్షులుగా, ఆర్. సూర్యం గౌడ్‌ను మండల సలహాదారుగా నియమించారు. అలాగే యువజన విభాగంలో బాధ గౌని సురేష్ గౌడ్‌ను మండల యూత్ అధ్యక్షుడిగా, ఆర్. గంగాధర్ గౌడ్‌ను యూత్ ప్రధాన



కార్యదర్శిగా ఎన్నుకున్నారు.జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసి, ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు పి. నరసింహ గౌడ్, ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు సంగమేశ్వర గౌడ్, కె. కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కల నరేందర్ గౌడ్, జాయింట్ సెక్రటరీలు తిలకేశ్వర్ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, మీడియా కన్వీనర్ సారే పురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడ్, మండల కమిటీ సభ్యులు, పానగల్ మండల ప్రతినిధులు రాజవర్ధన్ గౌడ్, శరత్ గౌడ్, అకీ రమేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, కాటమను శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# ముందస్తు అరెస్టులు ప్రజా వ్యతిరేకం బిజెపి మండలాధ్యక్షులు భూతరాజు భరత్

**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబి స్తున్నటువంటి ప్రజా వ్యతిరేక పాలనకి వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర పార్టీ అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు వెళ్తున్నటువంటి బిజెపి కొండమల్లేపల్లి మండలాధ్యక్షు డు భూతరాజు భరత్ కుమార్ ని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన, ఎన్ని కేసులు పెట్టినా భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గంట శ్రీను, చందు, రాము, హనుమంతు, బొడ్డు యాదయ్య, నర్ర తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ కూసుమంచి మండలాల్లో రాజ్యాంగ రక్షణ దళ చైతన్య యాత్ర

**గ్రామ గ్రామాన రాజ్యాంగ రక్షణ దళ కమిటీలు నిర్మాణం చేయాలి**

**రాజ్యాంగ రక్షణ దళ చైతన్య యాత్ర బృందం,**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



భారత రాజ్యాంగ పరిరక్షణ చైతన్య యాత్ర కూసుమంచి మండలంలో మద్దులపల్లి గ్రామం నుండి కొన్యాకల్లు కూసుమంచి పాలేరు మాదాపురం రాజపేట జుజ్జుల్ రావ్ పేట కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ సమితి చైతన్య యాత్ర నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా బాధ్యులు సిహెచ్ కనకయ్య దాసరి శ్రీనివాస్ దామల సత్యం మల్లెపల్లి లక్ష్మయ్య టి శ్రీనివాస్ చైతన్య యాత్ర మిత్రబృందం వారు కూసుమంచి మండలంలోని మండల వ్యాప్తంగా యాత్ర నిర్వహించారు.

# ఖమ్మంలో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బర్త్డే కేకును కట్ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి ఎల్ సందీప్ కుమార్ పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా చిరంజీవి అధ్యక్షులు గుండాల వీరేష్ గౌడ్,గంగిశెట్టి శ్రీనివాస్ కొమరగిరి ఉపేందర్ చౌదరి రేఖల లక్ష్మణ్ గౌడ్ సిరిచంద్ర సాయి మెగా అభిమానులు అంజి బాబు అరుణ్ కుమార్ భాను పవన్ చంద్ర పాల్గొన్నారు. రక్తదాతలకు బ్లడ్ బ్యాంక్ నుంచి ప్రశంసా పత్రాలు అందజేశారు.చిరంజీవి యువత తరపున రక్తదాతలకు మరియు జిల్లా బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



# గోవాలో చిరు బర్త్‌డే వేడుకలు

## కేక్ కట్‌చేసి తినిపించిన చెర్రీ

## మీరెప్పటికీ మా హీరో అంటూ వీడియో షేర్

మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకలు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరు పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు. అయితే రామ్ చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది. 'ఇది కేవలం మీ పుట్టినరోజు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరమూ! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం, నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70 ఏళ్ల వయసులో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమానులు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.

# మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల




మెగా157 మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది. చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# చిల్ బేబీ చిల్..

## మాల్దీవ్స్‌లో నేహాశెట్టి లుక్స్ అదుర్స్!

అందాల ముద్దుగుమ్మ నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. డీజే టిల్లు సినిమాలో సిద్దు జొన్నలగడ్డ సరసన, రాధిక పాత్రలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది.డీజే టిల్లు మూవీతో ఈ బ్యూటీ ఓవర్ నైట్ స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. చాలా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది ఈ చిన్నది. మెహబూబా సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ తర్వాత డీజే టిల్లు మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ బ్యూటీకి వరసగా ఆఫర్స్ రావడంతో గల్లీ రౌడీ, బెదురులంక, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, టిల్లూ స్క్వేర్ లో ఓ పాత్రలో మెరిసింది. అయితే ఈ అమ్మడు చాలా ఆఫర్స్ వచ్చినప్పటికీ సినిమాలు అంతగా హిట్ అవ్వలేదు. దీంతో ఈ అమ్మడు అంతగా ఫేమ్ సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈచిన్నదానికి అవకాశాలు తగ్గినట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే నేహా శెట్టి ఎప్పుడూ తన అంద చందాలతో కుర్రకారును ఫిదా చేస్తుంది. తాజాగా ఈబ్యూటీ మాల్దీవ్స్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్‌ను తన అభిమానులతో పంచుకుంది. అందులో ఈ బ్యూటీని చూస్తే మతిపోవాల్సిందే. బ్లూకలర్ డ్రెస్‌లో, అదిరిపోయే లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది. చల్లటి గాలిని ఆస్వాదిస్తూ.. సముద్రంలో చిల్ అవుతుంది. దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ షేర్ చేస్తూ.. మాల్దీవ్స్ ఒక కలలా ఉంది. నా కోసమే తయారు చేసినట్లు ఉంది ఈ హాలీడే ట్రిప్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# సరదాగా సాగిన...పరదా మూవీ

చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు- రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్ప చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్ప చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు- వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్ప చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ-... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం.

# బాలయ్య ఎనర్జీకి ఫిదా అవ్వాల్సిందే

## అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి






నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది.

## పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతుంది




సూర్యాపేట టౌన్ ఆగస్టు 22, అక్షిత న్యూస్:

ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలతో విద్యను అభ్యసించే పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతుందని, నిరుపేద విద్యార్థులు వేలాది రూపాయలు ఎలా చెల్లిస్తారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏవో సుదర్శన్ రెడ్డి, సూర్యాపేట తహసిల్దార్ కృష్ణయ్యలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల జీవితాలతో సర్టిఫికెట్ ఇవ్వకుండా ఎస్వీ కళాశాల యాజమాన్య%శీ% చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. తక్షణమే విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని అధికారుల స్పందించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి వినయ్, నాగరాజు, గణేష్, శ్రవణ్ మణికంఠ, వినోద్, గౌతమ్, సంధ్య, దివ్య శ్రావ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

## గో బ్యాక్ మార్వాడి

**నకిలీ వస్తువుల అమ్మకం నిషేధించాలి**

**వర్తక సంఘం అధ్యక్షులు మేళ్లచెరువు కిషోర్**



కోదాడ అక్షిత ప్రతినిధి

మార్వాడి గో బ్యాక్ అంటూ కోదాడ పట్టణంలో స్వచ్ఛందంగా పలు షాపులు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్లో వర్తక సంఘం అధ్యక్షుడు మేళ్లచెరువు కిషోర్ పాల్గొని మాట్లాడుతూ... కోదాడ పట్టణంలో మార్వాడీలు చొరబడి లోకల్ గా ఉన్న వ్యాపారాలు వారి వల్ల దెబ్బతింటున్నాయని రెండో రకం వస్తువులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. వినియోగదారులను వ్యాపారస్తులను నష్టపరుస్తున్నారని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తులను చిన్న దుకాణాలను ఆదుకోవాల్సిందిగా వారు కోరారు.నకిలీ వస్తువులు అమ్మకం నిషేధించాలని డిమాండ్ చేశారు. మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదంతో అన్ని సంఘాలు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పూర్ణయ్య, కొత్త శ్రీనివాస్ చల్ల విజయ శేఖర్, పిల్లుట్ల శ్రీనివాస్, రేవూరి వెంకటాచారి, వర్తక సంఘం సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

## పశువుల కంటే హీనంగా మారుతున్న మానవజాతి

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:





తిరుమలగిరి మండలం మర్రి కుంట తండా గ్రామపంచాయతీ లో ఈరోజు బానోతు వీరన్న తండ్రి హచ్చు అతను తన సొంత ఇంటి ప్రహరీ గోడ కొరకు ముగ్గు వేపిస్తున్న సమయంలో నా స్థలం నీదాంట్లో ఉన్నది. ప్రహరీ గోడ కు ముగ్గు వేయవద్దు అని బానోతు కిషన్, బానోతు చంద్రమౌళి, బానోతు జయ, భానోతు శాంతి నలుగురు కలిసి గొడవ సృష్టించారు. పెద్ద మనుషులు అక్కడ ఉండగా గొడవ ఎందుకు చేసుకుంటున్నారు ఏమైనా ఉంటే సరి చేసుకోండి అని సర్దుబాటు చెప్పిన వినకుండా బానోతు కిషన్, బానోతు చంద్రమౌళి, జయ, శాంతి నలుగురు కలిసి వీరన్న , కొడుకు సంతోష్, భార్య తార కు గడ్డపార, రాళ్లతో కొట్టారు. పెద్ద మనుషులు విడిపించిన వినకుండా పశువుల కంటే హీనంగా రాళ్లతో కర్రలతో కొట్టి రక్తపు మడుగు చేశారు. గాయాలు తగిలిన వీరన్న కుటుంబానికి ముందుగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ నికోలస్ వివరాలు నమోదు చేసుకొని చికిత్స కొరకు హాస్పిటల్ కు పంపించారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**బిజెపి నాయకులు...**

**సేవ్ హైదరాబాద్ చలో సెక్రటేరియట్ ముట్టడికి...**

**బిజెపి నాయకులను.. ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు...**

మేడ్చల్, అక్షిత బ్యూరో:




సేవ్ హైదరాబాద్ చలో సెక్రటేరియల్ ముట్టడికి రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం ముందస్తు గా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు.తరలించారు.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ పురపాలక పరిది లో.దుండిగల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పిసరి కృష్ణారెడ్డి. మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి మున్సిపల్ కోశాధికారి కొమ్ము ప్రశాంత్ అనంతరం దుండిగల్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజలు పరిపాలన చేతగాని పాలకులు ప్రశ్నించే ప్రతిపక్షపార్టీ నాయకుల అరెస్ట్ చేయడం సరికాదు ప్రశ్నించే గొంతును నొక్కివేయడం ప్రజాస్వమ్యాన్ని కూనీ చేయడమే అన్నారు.రాష్ట్రం లో యూరియా అందక ఒకదిక్కు రైతుగోస, ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజల ముందు తిరగడానికి మొహంలేక, ఇందిరమ్మ ఇండ్ల బాధితుల గోస ఒక దిక్కు పేద వృద్ధ,వితంతు, వికలాంగులకు నూతన పెన్షన్ ఇవ్వకుండా తాత్సారం చేయడమే కాక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అనేక సమస్యలపై నేడు భారతీయ జనతా పార్టీ సెక్రటేరియట్ కు పిలుపు ఇస్తే బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ లు తీవ్ర అన్యాయం ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే త్వరలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన వస్తుందని హెచ్చరించారు..



# గ్యారంటీలు తుంగలో తొక్కి

# పల్లె ప్రగతి సంబరాలా?

**ఏడాదిన్నర గడిచినా సమస్యల పరిష్కారం లేదు..**

**పరిష్కరించేంతవరకు బీజేపీ పోరు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**మొయినాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అరెస్టు**






మొయినాబాద్, అక్షిత న్యూస్ :

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న హైదరాబాద్ నగరంలో అనేక సమస్యలు ఉన్నా పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేవలం అబద్ధాల ప్రచారంతో అధికారంలోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టేందుకు బిజెపి అధిష్టానం పిలుపునివ్వగా ఆ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల నుంచి చేవెళ్ల నియోజకవర్గం లో పల్లె పల్లెకు బిజెపి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్న సంగతి తెలిసిందే. కాగా సచివాలయానికి వెళ్లేందుకు రాష్ట్ర అధ్యక్షుడు వెళుతుండగా మార్గ మధ్యలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మొయినాబాద్ పిఎస్ ముందు ఆందోళన చేశారు. మూడు గంటల పాటు స్టేషన్లో ఉంచి విడిచి పెట్టగా.. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిపోయిందని హైదరాబాద్ నగరంలో అనేక సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అబద్ధాల ప్రచారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. నేటికీ హైదరాబాదులో సమస్యలు అలాగే ఉన్నాయని వాటిని పరిష్కరించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజా భూపాల్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, బొక్క నరసింహా రెడ్డి, గున్నాల గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఈనెల 22 నుండి మండల పరిధిలో ఉపాధి హామీ తెలంగాణ పనుల జాతర ప్రారంభం

**ఎంపిడివో మారయ్య, ఎపీవో రవి**

నాగారం అక్షిత న్యూస్ :-



ఈనెల 22 నుండి తెలంగాణలో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈనెల 22న మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మండలం పరిధిలో నూతన అంగన్వాడి భవనాలు నిర్మాణాలు, స్వచ్ఛభారత్ ద్వారా నిర్మించే కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టనున్న గ్రామీణ రహదారుల నిర్మాణం, ఇందిరా మహిళా శక్తి ఉపాధి పథకం లో జీవనోపాదుల అభివృద్ధి పనులులో భాగంగా వ్యక్తిగత ఆస్తుల కల్పన, స్వయం సహాయక సంఘాల మహిళలకు పశువుల కొట్టాలు నిర్మాణం, కోళ్ల షెడ్ల నిర్మాణం, గొర్రెల షెడ్ల నిర్మాణం, పండ్లతోటల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ లాంటి



పనులు, ఫలవనాలు, నీటి సంరక్షణ కోసం జలనిధి లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పనుల జాతరలో భాగంగా 145 పనులకు రూ.29.52 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పశువుల కొట్టాల నిర్మాణం కోసం 82 యూనిట్లకు ఒక్కో యూనిట్ రూ. 94,000 చొప్పున,కోళ్ల షెడ్డులు 5 మంజూరైనట్లు ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ.2.5లక్షలు, వర్మీ కంపోస్ట్ తయారీ యూనిట్లు 4 మంజూరైనట్లు , చెక్ డ్యాం నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. మండల పరిధిలో 50 ఇంకుడు గుంతల నిర్మాణానికి ఒక్కో ఇంకుడు గుంత నిర్మాణానికి రూ.7 వేల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను ఈనెల 22 నుండి ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత లబ్ధిదారులకు చెందిన కనీసం ఒక యూనిట్ ప్రతి గ్రామంలో శంకుస్థాపన చేసేలా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఆయా గ్రామాల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ




తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆగస్టు 18 న బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయనైనది ఈ సందర్భంగా కళాశాల,ప్రిన్సిపల్ మృత్యుంజయ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్,సామాన్య కుటుంబంలో జన్మించి అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించాడన్నారు. అటువంటి వీరుల యొక్క జీవిత చరిత్ర మీద పోటీలు నిర్వహించి విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు,డాక్టర్. మురళీధర్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రలను విద్యార్థులు తెలుసుకొని వారి అడుగుజాడలో నడుస్తూ, ఆశయాలను నెరవేర్చాలన్నాడు. విజేతలైన విద్యార్థులకు లయన్స్ క్లబ్ బహుమతులతో పాటు రామచందర్ గౌడ్,1000 రూపాయలు నగదును అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌడ సంఘ నాయకులు రాము గౌడ్, రామచందర్ గౌడ్ కళాశాల ప్రిన్సిపల్ కి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ, రమేష్, కోశాధికారి సుందర్, లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు,కళాశాల సీనియర్ ఆంగ్ల ఉపన్యాసకులు బాల్తా. శ్రీనివాస్ , సీనియర్ తెలుగు ఉపన్యాసకులు గుండగాని. శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల నూతన ఎంపీడీవోగా చిలుముల శ్రీనివాస్



చేర్యాల అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల ఎంపీడీవో కార్యాలయానికి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల శ్రీనివాస్, ఆయన నిన్నటి వరకు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో ఎంపిఓగా విధులు నిర్వహించి, ప్రమోషన్ పై శుక్రవారం చేర్యాల మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎంపీడీవో కార్యాలయంలోని ఆయా శాఖల అధికారులు నూతన ఎంపీడీవోను ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన సుధీర్ రెడ్డి







రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్యలో శుక్రవారం మహిళలకు మాజీ టిపిసిసి కార్యదర్శి, బిల్లా సుధీర్ రెడ్డి, బిల్లాశివాని రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు హైజిన్ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కూతురు స్మారకర్థం ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించానని చెవిటి మూగ విద్యార్థులకు పాఠశాలల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని, హెల్త్ క్యాంపులు, అన్నదాన శిబిరాలు, వృద్ధులు నిరుపేదలు అనాథలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ ఉన్నానని అన్నారు. టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలలో తన కూతురి స్మారకార్థం వాటర్ క్యాన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవేపరమావధిగాకార్యక్రమాలను నిర్వహిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వివో మహిళలు 60 మందికి వాటర్ క్యాన్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవీందర్, సి సి యాదగిరి , మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ,కాంగ్రెస్ నాయకులు మాజీ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ మాచర్ల ప్రభాకర్ , సురేందర్ రావు తౌడిశెట్టి రామారావు, ఎండి నయీమ్, తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ గంజాయి పై ఉక్కు పాదం



**నాగారం అక్షిత న్యూస్ :-**

సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ నందు జిల్లాలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నాగారం ఎస్సై ఎం.ఐలయ్య ని గుర్తించి , అతనిని అభినందించి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న సందర్భంగా మీడియా "చిట్ చాట్ "లో మామునూరి ఐలయ్య విలేకరులతో ఏడాది అనుభవాల షేరింగ్, గణేష్ ఉత్సవాలకు పటిష్ట వ్యూహం, సివిల్ వివాదాల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తూ, క్రిమినల్ కేసుల్లో నిందితులకు కౌన్సిలింగ్ లు ఇస్తూ, మరోవైపు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తూ, ఉన్నతాధికారుల సూచనల మేరకు నాగారం మండలంలో శాంతిని నెలకొల్పిన సూపర్ పోలీస్ , సబ్ ఇన్ స్పెక్టర్ మామునూరి. ఐలయ్య ఇక్కడ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండల విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు.

**విలేకరి :** ఎలాంటి వివాదాలు లేకుండా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న మీకు ముందుగా కంగ్రాట్స్.

**ఎస్ఐ:** థాంక్యూ అండీ, దీనికి మా ఉన్నతాధికారులతో పాటు మీలాంటి బాధ్యతగల వ్యక్తుల సహకారం చాలా ఉంది.

**విలేకరి :** గతంతో పోలిస్తే ఏడాది కాలంలో నాగారం మండలంలో మీరు గమనించిన మార్పులు ఏంటి....!?

**ఎస్ఐ:** క్రైమ్ రేట్ బాగా తగ్గింది. ప్రజలకు పోలీసులు ఉన్నారనే భరోసా పెరిగింది. వివిధ అంశాలపై గ్రామాల్లో నిర్వహించిన "పోలీసు భరోసా సదస్సు"లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ప్రజలు శాంతియుత జీవనానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్వచ్ఛందంగా పోలీసులకు సహకరిస్తున్నారు.

**విలేకరి :** ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటి...!? దాని మీరు ఎలా పరిష్కరించారు.....!?

**ఎస్ఐ:** నాగారం మండలంలో ఇసుక అక్రమ రవాణా ప్రధాన సమస్యగా ఉండేది. కొంత మంది యువకులు పూర్తిగా ఇసుక రవాణా పై ఆధారపడి చదువును, కెరీర్ ను నిర్లక్ష్యం చేశారు. అక్రమార్జనతో వ్యసనాలకు అలవాటు పడి , గొడవలు సృష్టించేవారు.

నేను బాధ్యతలు తీసుకోగానే ప్రభుత్వ పాలసీ ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాను.దీంతో పెడదోవ పట్టిన కొందరు ఉపాధి బాటపట్టారు. మరికొందరు చదువుపై దృష్టి సారించారు.

ఆటోమేటిక్ గా అనుబంధ సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి.

**విలేకరి :** రాజకీయ నాయకులు , పార్టీల వల్లే యువత పెడదారి పట్టిందంటారా...!?

**ఎస్ఐ:** అలాంటిదేమీ లేదు. ఏ రాజకీయ పార్టీ , ఏ నాయకుడు ఇలాంటి అక్రమాలను ప్రోత్సహించరు. గ్రామాల్లో కొంతమంది యువకులు ఈజీ మనీకి అలవాటు పడి సహజ వనరులపై కన్నేశారు. అక్రమ ఇసుక రవాణా పై వచ్చే ఆదాయంతో వ్యసనాలకు బానిసై, గొడవలకు కారణం అయ్యేవారు.ఈ నేపథ్యంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల పేర్లు చెప్పుకోవడమే తప్ప..... అందులో వాస్తవం లేదు.

**విలేకరి :** మండలంలో గంజాయి డ్రగ్స్ దందా,వాడకం ఉందా...!

**ఎస్ఐ :** గంజాయి, డ్రగ్స్ రవాణా , విక్రయం లేదు. కానీ వివిధ ప్రాంతాల నుంచి నాగారం మండల మీదుగా రవాణా చేస్తున్న క్రమంలో ఇంటలిజెన్స్ సహకారంతో పట్టుకున్నాం.స్థానికంగా ఇలాంటి మత్తు పదార్థాలు వాడిన దాఖలాలు లేవు. అయితే హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఉండే ఇక్కడి కొందరు యువకులు గ్రామాలకు వచ్చినప్పుడు వాడుతున్నట్టు సమాచారం ఉంది. ఇలాంటి వారిపై నిఘా పెట్టాం. కఠిన చర్యలు తీసుకుంటాం.

**విలేకరి :** నాగారం లాంటి రూరల్ మండలాల్లో ఎలాంటి ఫిర్యాదులు వస్తుంటాయి...!?

**ఎస్ఐ :** భూ తగాదాలు .... ముఖ్యంగా బాట , గెట్టు పంచాయతీలు ఎక్కువగా వస్తుంటాయి. కుట్రపూరిత క్రిమినల్ నేరాలు తక్కువే. చిన్న చిన్న కొట్లాటలు, న్యూసెన్స్ కేసులే ఎక్కువ.

**విలేకరి:** మరి "సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దు" అంటూ కోర్టులు ఆదేశిస్తున్నాయి కదా....!?

**ఎస్ఐ :** నిజమే, కానీ భూమి యాజమాన్య హక్కులు, పొజిషన్ లాంటి విషయాల్లో మేము జోక్యం చేసుకోవడం లేదు. కేవలం చిన్న చిన్న తగువులు ప్రాణాంతకంగా మారకుండా పోలీస్ గైడ్ లైన్స్ ప్రకారం సమస్యలను పరిష్కరిస్తున్నాం. దీనికి ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తున్నాం. గ్రామాల్లో విద్యావంతులు, పెద్దల సహకారం కూడా ఉంది.

**విలేకరి:** నాగారం మండలం అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా ఉంది కదా....!? నేరస్తులను ఎలా కంట్రోల్ చేస్తున్నారు....!?

**ఎస్ఐ:** నిజానికి పుట్టుకతో ఎవరూ నేరస్తులు కాదు. పెరిగిన వాతావరణం, అవగాహనలోపంతోనే నేరాల బాట పడుతుంటారు. ఇక్కడ కరుడుగట్టిన నేరస్తులు పెద్దగా లేరు. క్షణికావేశంలో జరిగిన గొడవలే తప్ప , కుట్ర కోణం లేదు. రాజకీయ కక్షలు అంతకన్నా లేవు. అయినా నేరస్తులను ఉపేక్షించం. ఎప్పటికప్పుడు బైండోవర్లు చేస్తూ.... కౌన్సిలింగ్ ఇస్తూ.... "జీవితాలను నాశనం చేసుకోవద్దు" అంటూ భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నాం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేరాల నియంత్రణకు పటిష్ట వ్యూహం అమలు చేస్తున్నాం.

**విలేకరి:** పొలిటికల్ ప్రెజర్ ఎలా ఉంది....!? ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడిని ఎలా మేనేజ్ చేస్తున్నారు....!?

**ఎస్ఐ:** ఎలాంటి పొలిటికల్ ప్రెజర్ లేదు. విధి నిర్వహణలో ఉన్నతాధికారులు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. నిష్పక్షపాతంగా డ్యూటీ చేయడానికి ప్రజా ప్రతినిధులు పూర్తిగా సహకరిస్తున్నారు.

**విలేకరి:** ఓ సివిల్ వివాదంలో మీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి కదా....!?

**ఎస్ఐ:** వాస్తవాలు వెలుగులోకి వచ్చినాక.... అవి ఆరోపణలుగానే మిగిలిపోయాయి. విధి నిర్వహణలో ఇవన్నీ సహజమే.

**విలేకరి:** ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సహకారం ఉంది...!?

**ఎస్ఐ :** ముఖ్యంగా జిల్లా ఎస్పీ నరసింహ గారు యంగ్ అండ్ డైనమిక్ ఆఫీసర్. ముందస్తుగా పరిస్థితులను అంచనా వేయడంలో దిట్ట. మాకు మంచి మార్గదర్శి. డిఎస్పి సునిశిత పరిశీలన కలిగిన వ్యక్తి. ఎప్పటికప్పుడు తగిన సూచనలు ,సలహాలు ఇస్తూ గైడ్ చేస్తుంటారు. వీరిద్దరి ద్వారా ఒత్తిడిని తట్టుకోవడం నేర్చుకున్నా. సీ.ఐ కొత్తగా వచ్చారు. ఫుల్ కోపరేటివ్ పర్సన్. ప్రతి సందర్భంలోనూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తారు. తన అనుభవాలను మాతో షేర్ చేసుకొని, సూచనలు ఇస్తారు.వెల్ నాలెడ్జ్ పర్సన్.

**విలేకరి:** గతేడాది వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో మీకు మంచి పేరు వచ్చింది....!? ఇప్పుడు ఎలా ప్లాన్ చేస్తున్నారు....!?

**ఎస్ఐ:** వ్యక్తిగత నిర్ణయాలు ఏమీ ఉండవు . డిపార్ట్ మెంట్ గైడ్ లైన్స్ మాత్రమే పక్కాగా అమలు చేస్తాం. గణేష్ మంటపాల నిర్వహణకు ముందస్తు అనుమతి తప్పనిసరి.దీనిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతుల గురించి గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి, నిర్వాహకులకు తగు సూచనలు చేశాం. విద్యుత్ , పంచాయతీరాజ్ శాఖల తో కలిసి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా డిజేలపై పూర్తి నిషేధం విధించాం.

**విలేకరి:** మిగతా సమయాల్లో డీజే ల వినియోగం విచ్చలవిడిగానే ఉంది కదా...!?

**ఎస్ఐ:** మీరన్నట్టు పెళ్లిళ్ల సీజన్ లో సమస్య ఉంది. కానీ మా దృష్టికి వచ్చిన ప్రతిసారి కఠినంగానే వ్యవహరిస్తున్నాం. పోలీసులు రోజూ రెండు పూటలా గ్రామాల్లో పర్యటిస్తూ చెక్ చేస్తున్నారు. మద్యం, డీజే ల వల్లే న్యూ సెన్స్ ఎక్కువగా జరుగుతోంది. ఈ అంశాన్ని సీరియస్ గా పరిగణించి , కఠిన చర్యలు తీసుకుంటాం.

**విలేకరి:** త్వరలో సీఐగా మీ సేవలు మరింతగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

**ఎస్ఐ:** మీరు కూడా భవిష్యత్తులోనూ అధికారులకు ఇలాగే సహకరాస్తారని భావిస్తున్నాను. థాంక్యూ వెరీ మచ్.

## వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

### మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు, వినాయక చతుర్థి నవరాత్రుల వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ సమావేశ హాలులో జరిగిన సిబ్బంది, వార్డు ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఈ మేరకు ఆదేశించారని, ఆయా వార్డు ఆఫీసర్లు తమ వార్డుల్లో వీధి, పెంపుడు కుక్కలను గుర్తించాలని వాటి నియంత్రణకు, వాటికీ వ్యాధి నిరోధకత ఉండే విధంగా స్టేరిలైజెషన్ కై స్వతంత్ర సొసైటీ తో ఒప్పందం జరిగిందని ఆయన అన్నారు. పెంపుడు కుక్కల యజమానులను సంప్రదించి వాటికి వ్యాధి నిరోధక ఇంజక్షన్, సంతాన నియంత్రణ ఇంజక్షన్లు ఇవ్వాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా కార్యాలయంలో కంట్రోల్ రూం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు ఫోన్ చేయాలన్నారు.అన్ని వార్డులతో పాటు గణేష్ మండపాల వద్ద పారిశుద్యం ప్రతి రోజు నిర్వహించాలని కోరారు. మండపాల బురద కాకుండ మొరం పోయాలని ఆదేశించారు. అన్ని వార్డుల్లో వీధి దీపాలు పెట్టాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎఇ నవీన్, ఇఇ శ్వేత, ఆర్ఐ, వార్డు ఆఫీసర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి, మండల పార్టీ అధికార ప్రతినిధి 'తాళ్లపెల్లి సంతోష్ గౌడ్' పుట్టినరోజు రోజు సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యావత్ తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోంది...

### 6 గ్యారంటీలు అమలులో కాంగ్రెస్ విఫలం

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఎమ్మెల్సీ సీ.అంజిరెడ్డి విమర్శించారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో రామచంద్రపురం లోని ఎమ్మెల్సీ అంజిరెడ్డి నివాసంలో ఆయనతో పాటు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సతీమణి,బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలు చేయక,గ్రేటర్ హైదరాబాద్ ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు.గ్రేటర్ ప్రాంతంలో చిన్న వర్షాలకే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలను మోసం చేస్తున్న తీరు యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.బూటకపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపితే తమ పార్టీ నేతలను అరెస్ట్ చేయించి వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

## ఘనంగా శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు



**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి :**

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ప్రతిమను శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున నల్గొండ రోడ్డు పాత ఎస్ ఎల్ బి సి ఆఫీస్ వద్ద వేదికను నిర్మించి కొలువు తీర్చి ఉదయం సాయంత్రం నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవం తుడే శ్రీకృష్ణుడు అని శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్య అష్టమి తిథిలో పుట్టి జ్ఞాన అజ్ఞానులకు వారధిగా ఉన్నాడని ఊరిలోని వాడవా డలా అందరికీ తెలియపర చుతు ఏడవ రోజు శుక్రవారం రోజున ఘనంగా కొండమల్లే పల్లి పురవీధుల వెంబడి ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసు లు, మేకల చంద్రమౌళి, మేకల చక్రధర్,తిరుమలేష్ ,రంగారెడ్డి , పరమేష్,అశోక్,నరసింహ, జాల సైదులు,కాశయ్య,నరసిం హారావు, పోటు వెంకటేశ్వ ర్లు,వెంకటమ్మ,మమత, సరిత లలిత,పార్వతమ్మ తదితరలు పాల్గొన్నారు.



## స్నేహితురాలకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన స్నేహితులు



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

స్నేహితురాలు భర్త ఆకాల మరణం చెందదంతో ఆర్థిక సహాయం అందజేసిన 2006-2007 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు.. వివరాలలోకి వెళ్తే... రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన స్వప్న మంచాల మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ కు గత 10 సంవత్సరాల క్రితం వివాహం అయింది. కాగా కొన్ని రోజుల క్రితం ఆమె భర్త కానిస్టేబుల్ వెంకటేష్ హార్ట్ ఎటాక్ తో అకాల మరణం చెందాడు. కాగా దింతో శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి రూ.63000 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి బాసటగా నిలిచారు.

## పనుల జాతరను ప్రారంభించిన ఏవో బుంగరాజు





**అక్షిత న్యూస్ మునగాల**

మునగాల మండలం జగన్నాథపురం గ్రామం లో పనుల జాతర కార్యక్రమంను గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు ప్రారంభించారు తదనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజలకు అట్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జె.అనిత ఆశా వర్కర్ గుడిపూడి భాగ్యలక్ష్మిఅంగన్వాడి టీచర్ వెంపటి కళావతి కోడి నేలవేణియుపిఎస్ స్కూల్ మాజీ చైర్మన్ కాగితల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలానికి 15 చెక్కులు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి:**

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం వంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తాజాగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని ఆరుట్ల, లోయపల్లి,జాపాల,తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ 5,91,000 ల విలువైన చెక్కులను ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంగల్ల యాదయ్య, జలమోని సత్తయ్య,ఎండి సలాం,కావలి శ్రీనివాస్,రావుల గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్, అంతటి రాజు గౌడ్,మాధగోని జంగయ్య గౌడ్, ఓరుగంటి లింగమయ్య గౌడ్, దండేటికార్ మహేందర్, మాధగోని శివశంకర్, వింజమూరు యాదగిరి రెడ్డి, రావుల భాషయ్య, సోప్పరి దశరథ, దాసరమోని రమేష్, జిలమోని పాండు, యశమోని శేఖర్, కాస గణేష్ పంబాల బుగ్గరాములు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,మాణిపాటి వెంకటేష్, బుట్టి జంగయ్య, బీరుమల్లేష్, ఆడెపు మధు, రావుల నాగరాజు, సింగారం సుమన్,మంతని పరమేష్ మేగవత్ లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ మండలం ఆగారం గ్రామంలో పనుల జాతర ప్రారంభం




**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం ఆగారం గ్రామంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుడు మున్నూరు జయకర్ మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో పాటు ఇకముందు చేపట్టబోయే పనులపై అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో నీటి కుంట నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అలాగే గ్రామ సమస్యలపై నాయకులు, అధికారులు కలిసి చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలపై గ్రామ సభల ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికునికి సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య, నరేష్, వెంకట్ రెడ్డి, జైపాల్, శేషయ్య, మహేష్, చంద్రకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**బిజెపి అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు**

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**



బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రజల తరపున, ప్రజా సమస్యల పైన నిత్యం పోరాటం చేస్తూ శుక్రవారం సెక్రటేరేట్ ముట్టడికి వెళ్తున్న అడ్డగూడూర్ బిజెపి నాయకులను అరెస్టు చేసి అడ్డగూడూరు పోలీస్ రేషన్ కు తరలించడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులని అడ్డం అడ్డుపెట్టుకొని బీజేపీ పార్టీ నాయకుల యొక్క ఉద్యమాలను ఆపలేరన్నారు, అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా రాజకీయ పబ్బం గడుపుతూ అధికారం చలాయిస్తూ, పోలీసులను అడ్డం పెట్టుకొని మా యొక్క ఉద్యమాలను ఆపలేరన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేరేంతవరకు మా యొక్క పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దేశబోయిన నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కొత్తోజి నవీన్ కుమార్ మండల కోశాధికారి మరాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్ గా డాక్టర్ ఎస్. రమేశ్

**ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి:**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం అర్థశాస్త్ర విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రమేశ్ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్ గా డాక్టర్ రమేశ్ నియమితులు కావడం కళాశాలకు గర్వకారణమని, విద్యార్థులకు సిలబస్ రూపొందించడంలో, ప్రశ్న పత్రాలు తయారు చేయడంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ కీలక పాత్ర వహిస్తుందని అందులో డాక్టర్ రమేశ్ కీలకంగా వ్యవహరించడం కళాశాలకు గర్వకారణమని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ అధ్యాపకులు డి ఎస్ ఎస్ ఆర్ కృష్ణ, సురేష్, డివి రావు, నరేందర్ రెడ్డి, కృష్ణ డాక్టర్ మాధవి రవికుమార్, రాకేష్ భవాని,సివి పవన్ కుమార్ ఉదయరాజు డాక్టర్ శంకర్, సురేష్ అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## నిరుపేదలకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని గట్టికల్ గ్రామంలో అలవాల ఉప్పలయ్య,దాసరి సమ్మక్క,మెరుగు యాదగిరి, తులసి నాయక్ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారిని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని మధు, గారే నరేష్, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, గారే విష్ణు, ప్రవీణ్ స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ చిన్నాల లక్ష్మి నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నాల శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు చిర్ర యక సాయిలు, పనికిర విజయ్, చిన్నల రఘు, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడితే శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి

**బీసీ విద్యార్థి సంఘం జాతీయ**

**ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**అక్షిత న్యూస్ (మునగాల)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి తీవ్రంగా ఉందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా మునగాలలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో లంచం అనేది పెనుభూతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు అవినీతి చేసిన అధికారులు ఏసీబీకి పట్టుబడితే వారి మీద నామమాత్రంగా చర్యలు తీసుకొని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటున్నారని దాని కారణంగా విపరీతమైన అవినీతి పెరిగిపోయిందని ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో చాలామంది అవినీతి అధికారులు దొరికిపోయారని అన్నారు ఇప్పటికైనా ఏసీబీకి పట్టుబడితే శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని అన్నారు ప్రభుత్వ ఆఫీసులలో డబ్బులు ఇచ్చుకోలేక సామాన్య ప్రజలు పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అవినీతిని అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# ప్రజల ప్రగతికే పనుల జాతర

**చిన్నబోయినపల్లిలో పనుల జాతర**

**ఘనంగా ప్రారంభం**

**కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు, అక్షిత బ్యూరో:**

ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి





ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభివృద్ధికే పనుల జాతరని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఎం జి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కు సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశాన్నివినియోగించుకోవాలని తెలిపారు. చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు,



అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులను సంప్రదిస్తే అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులకు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారికి పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులకు కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ శ్రీనివాస్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌ను నియమించాలి

**డాక్టర్ లేక ఇబ్బందులు పడుతున్న రోగులు**

**డాక్టర్ "ప్రవీణ్ డిప్యూటేషన్ రద్దుచేసి అడ్డగూడూర్ ఆసుపత్రిలో డాక్టర్ గా కొనసాగించాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి మనోహర్ కి వినతి పత్రం అందజేసిన అడ్డగూడూరు బిఆర్ఎస్ నాయకులు**

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేక రోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళవలసి వస్తుందని అడ్డగూడూరు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ "మనోహర్ ను అడ్డగూడూరు బి ఆర్ ఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అడ్డగూడూర్ ప్రభుత్వ దవాఖాన లో డాక్టర్ లు లేక మండల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వర్షాల వల్ల



ప్రజలు సీజనల్ వ్యాధులతో సరైన వైద్యం అందక ఇబ్బందులు గురవుతున్నారు. గతంలో అడ్డగూడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్ ఉన్న డాక్టర్. ప్రవీణ్ కుమారును డిప్యుటీషన్ పేరుతో రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు, అడ్డగూడూర్ హాస్పిటల్ లో డాక్టర్ లు లేక ప్రజలు ఆరోగ్యం కుంటుపడే ప్రమాదం ఉందన్నారు . కావునా గతంలో ఇక్కడ పనిచేసిన డాక్టర్. ప్రవీణ్ కుమార్ ను వెంటనే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ ఇటికలా కుమార స్వామి, హన్మకొండ ఆనందచారి తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఉపాది పనుల జాతర

**త్రిపురారం, అక్షిత న్యూస్ :**

త్రిపురారం మండలం జి అన్నారం గ్రామపంచాయతీ నందు కమిషనర్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంకుడు గుంతల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మందడి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను తీసుకోవాలని సూచించారు ఇంకుడు గుంతల వల్ల నీటి ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది అదేవిధంగా ఆరు బయట మురుగునీరు వదలడం వల్ల దోమలు స్వైరవిహారం చేసి ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని మలేరియా డెంగు మొదలగు జబ్బుల బారిన పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను తీయించుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు దయచేసి ప్రతి ఒక్కరూ తమ యొక్క ఇండ్లలోని మురుగునీరును ఇలాంటి ఇంకుడు గుంతలు తీయించుకొని అందులోకి పారే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ,గ్రామ పెద్దలు మేడ సంతోషరెడ్డి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి




టీచర్ నవనీత, ఉపసర్పంచ్ చిత్రం నరేష్, ఇరిగి రాజు,చిత్రం కోటేష్ ఇరిగి సాయి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల జాతరలో భాగంగా అంగన్వాడి కేంద్రలకు భూమి పూజ ప్రారంభం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న..**

**పనుల జాతరలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ..**

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

నియోజక వర్గంలోని పలు గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో దుబ్బాక ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏం జి ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా మంజూరైన ఒక్కొక్క భవనిర్మానికి 12 లక్షల రూపాయల చొప్పున మొత్తం నాలుగు భవనాలకు 48 లక్షల రూపాయలు తో మంజూరు చేసిన అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం రోజున భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి 4 అంగన్వాడి భవనాలు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి గంటా రవీందర్ ఎన్నం భూపాల్ రెడ్డి కొంగరి నర్సింలు పబ్బతి మల్లారెడ్డి ఉప్పలయ్య భరత్ తేజ కాన్గల్ భాస్కర్ రెడ్డి కొండల్ రెడ్డి హన్మంత రెడ్డి అంజిరెడ్డి రాంపురం రమేష్, బ్రింకల స్వామి తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్ లింగంపేట మల్లేశం గౌడ్ నర్సింలు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ రాజ్ ఏఈ, ఇర్ఫాన్ హుస్సేన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ హమ్ తుల్ పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడి టీచర్లు తాజా మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సొప్పరి దశరథ**

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:**



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సాకారంతో జాపాల గ్రామనికి చెందిన హనుమంల్ల భరత్ తండ్రి క్రిష్ణ లబ్ధిదారునికి చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోప్పరి దశరథ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి లింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ సింగారం సుమన్, గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నోముల లింగం, గ్రామ నాయకులు బోల్గం జంగయ్య,మంథని పరమేష్, శ్రీనివాస్ ముదిరాజ్,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**



శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ఆలయం నందు అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు....

## రాయపోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ.



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కరుణాకర్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఇంచార్జ్ ప్రధనో పాద్యాలుగా నాగరాజు బాధితులను చేపట్టారు. కాగా చేర్యాల మండలంలో పనిచేసిన వెంకటేశ్వర్లు రాయపోల్ జిల్లా పరిషత్ నేత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శుక్రవారం తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సహకారం తో రానున్న పదవ తరగతి పరీక్షలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధితోపాటు చదువులు ముందుండి జిల్లాలో రాయపోల్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా ఉండే విధంగా చర్య తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం | 23 | ఆగస్టు | 2025 | పేజీలు: 08

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్‌ను ఆమె ప్రారంభించారు. ఆసుపత్రి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం





### కార్పొరేట్‌కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో సేవలు

### రూ.3.14 కోట్లతో సిటి స్కాన్

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ, అక్షిత ప్రతినిధి : కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

# గణేష్ ఉత్సవం ఐక్యతకు ప్రతీక

### భీమా గార్డెన్స్‌లో పీస్ కమిటీ మీటింగ్

### కాలి స్థలంలో వినాయక మండపాల ఏర్పాటు చేయాలి

### మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి



మేడ్చల్, అక్షిత బ్యూరో: గణేష్ ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని మేడ్చల్ డివిజన్ ఏసీపీ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమా గార్డెన్‌లో గణేష్ ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన పీస్ కమిటీ ..మిగతా 2లో

# ఊరురా పనుల జాతర



### పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఊరూరా పనుల జాతర ద్వారా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి, సుర్కంటిగూడెం గ్రామాలలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ..మిగతా 2లో

# పల్లెల ప్రగతికి పనుల జాతర

### వివిధ పనులకు శ్రీకారం

### కలెక్టర్ విజయేందిర బోయి





మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : పల్లెల ప్రగతికి, ప్రజల జీవనోపాదులుమెరుగుపర్చేందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ ద్వారా పల్లెల్లో రెండో విడత 'పనుల జాతర' కార్య క్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.శుక్రవారం జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండాలో పనుల ..మిగతా 2లో



### ఉపాధితో వ్యక్తిగత

# ఆస్తుల కల్పన

### రూ.67 కోట్లతో పనులు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఉపాధిహామీ పని చట్టరీత్యా కల్పించిన హక్కు

### పనుల జాతర-2025లో పూర్తయిన పనుల ప్రారంభం

ఖమ్మం/అక్షిత బ్యూరో : ఉపాధి హామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల ..మిగతా 2లో

## నిరుపేదలకు మెరుగైన వైద్యం



**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డిసిహెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, కమీషనర్ రమాదేవి, వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, చామర్తి, బ్రహ్మం, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఊరురా పనుల జాతర

**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలోని రైతులకు ప్రధాన సాగునీటి వనరు అయిన ధర్మారెడ్డిపల్లి కాల్వ పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్వరలోనే రైతులకు సాగునీటిని అందిస్తానన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యతో పాటు పారిశుద్ధ్య, విద్య, మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా పనుల జాతర కార్యక్రమం కింద అధిక నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తుందన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతన%శీ%గా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణానికి మరియు సుర్కంటి గూడెం నుండి 65 వ జాతీయ రహదారి వరకు 84 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వట్టిమర్తి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నరసయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటన్ వెంకటేశం, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఎద్దులపురి కృష్ణ, అంతటి నరసింహ, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కలెక్టర్,ఎమ్మెల్యే



**వరంగల్, అక్షిత బ్యూరో:** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అంగన్వాడి భవన పనులకు,కడారి గూడెం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు స్థానిక నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతికి పనుల జాతర

**మొదటి పేజీ తరువాయి...**

జాతర 2025లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వివిధ పనులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి భూమి పూజ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను, గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ఏకకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పనుల జాతర-2025 కార్యక్రమానికి శుక్ర వారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తుంది. కొత్త పనులకు భూమిపూజ చేయనుంది. పనుల జాతరలో భాగంగా జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండాలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కమ్యూనిటీ సోక్ పిట్ కు,





పాప్యా నాయక్, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతకు జిల్లా కలెక్టర్ భూమి చేసి పనులు ప్రారంభించారు.

ఉద్యాన మొక్కల ప్లాంటేషన్ లో భాగంగా సీత్యా మహిళా పొలం గట్టు మీద కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పొలంలో గట్టు మీద 60 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులలో బెస్ట్ వర్కర్ గా నేనావత్ శంకర్ ను, ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న నేనావత్ గోపాల్ ను కలెక్టర్ సన్మానించారు.పనులు ప్రారంభం చేయడానికి లబ్ధిదారులు పండ్ల తోటల కింద బాబ్య నాయక్, మామిడి పండ్ల తోటలు, సీథీ కొబ్బరి మొక్కలు, ఇంకుడు గుంత సాయి కుమార్ లకు కలెక్టర్ వర్క్ ఆర్డర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ కుమార్, ఎంపిఓ సరోజ, డీఆర్డిఏ కార్యాలయం నుండి కార్యక్రమ ప్రత్యేక అధికారి శోభా రాణి, ఏపీఓ ఏపీఎం విజయ భాస్కర్, ఈసి కృష్ణయ్య, టిఏ శిరీష, పిఎస్ ఆనందం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధితో వ్యక్తిగత ఆస్తుల కల్పన

**మొదటి పేజీ తరువాయి...**

వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణికి చెందిన పౌల్ట్రీ షెడ్లు 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపదికి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం ఎంత మేర భూమి ఉన్నది ఏ ఏ పంటలు పండిస్తున్నది రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయంతో పాటు పశు సంపదను పెంచితే అదనపు ఆదాయంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు. అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు.ఉపాధి హామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకు ముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని



కాలక్రమేణా సమాజానికి గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్ పామాయిల్ తోటల పెంపకం సామాజిక వ్యక్తిగత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్ తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు సామాజిక వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలు న్నాయన్నారు. మెటీరియల్ వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు.ఈ సంవత్సరం 67 కోట్ల వ్యయంతో ఉపాధి హామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు.గ్రామంలో సమస్యలు పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్ తహసీల్దార్ శ్వేత ఎంపీవో శ్రీనివాస రెడ్డి ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవం ఐక్యతకు ప్రతీక

**మొదటి పేజీ తరువాయి...**

మీటింగ్‌లో ఉత్సవ కమిటీలకు పోలీసులు పలు సూచనలు చేశారు. గణేష్ ఏర్పాటు విషయంలో చందాలు బలవంతంగా వసూలు చేయొద్దని సూచించారు. మండపాల ఏర్పాటు మూడు ఫీట్ల ఎత్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలకు పశువులు

మండపాలకు రాకుండా ఎత్తులో ఉండేలా చూసుకోవాలని ఏసీపీ సూచించారు.లడ్డు దొంగలు




లేకుండా మండప సభ్యులు ఎవరో ఒకరు అక్కడ ఉండాలని తెలిపారు. నిమజ్జనం రోజు విగ్రహాలు తరలించే వాహనాలకు ఫిట్నెస్ ఉందా ? డ్రైవర్ కు లైసెన్స్ ఉందా? చూసుకుని మంచి డ్రైవర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాలలో ఎవరికీ ఏ ఇబ్బంది ఉన్న ఏ డిపార్ట్మెంట్ వారి సహాయం అవసరం ఉన్న పోలీసులకు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు.

నిమజ్జనం సమయంలో డీజేలు పెట్టొద్దని, ప్రశాంతంగా పండుగ జరుగడానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురారం సీఐ సుదీర్ కృష్ణ, ఎస్ఐలు మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చు



**అక్షిత న్యూస్ అనంతగిరి** దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల నికర ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు. శుక్రవారం గొండ్రియాల గ్రామంలో మందపల్లి పద్మ వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న సందర్భంగా మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో ఆయిల్ పామ్ మొక్కను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.

నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్, రైతులు ఏండ్లపల్లి నర్సింహా రావు, గంగూరి శ్రీనివాస్ రావుతొ పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర కుష్టు నివారణ బృందం పర్యటించి కుష్టు వ్యాధి రహిత సమాజం కొరకు వైద్య సిబ్బంది తో పాటు సమాజంలో అందరూ కృషి చేయాలని బృంద సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నీ రాష్ట్ర కుష్టు నివారణ బృందం సందర్శించి ఇక్కడ వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకి ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి ఏండిటి మందులను వాడినట్లయితే పూర్తిగా నివారించవచ్చునని పేర్కొన్నారు. కుష్టు వ్యాధి సర్వే పై వారికి అవగాహన కల్పించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్ ని పరిశీలించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృంద సభ్యులు డిపిఎంఒ వెంకటేశ్వర చారి సకల రెడ్డి శ్రీనివాసరెడ్డి ఏపీఎంఒ అరుణ సుందర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య జిల్లా లెప్రసి అధికారి డాక్టర్ మోహన్ సింగ్ డిపిఎమ్ఓ అనుపమ వెంకన్న స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి భరత్ కుమార్ నోడల్ పర్సన్స్ జన్ను కొర్నెల్ తదితరులు పాల్గొన్నారు

# జెవిఆర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, నోట్ బుక్స్అందించిన ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణలోని స్థానిక జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని స్టూడెంట్స్ కు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్ అందించారు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ జెవిఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి మాజీ కౌన్సిలర్స్ సీనియర్ నాయకులు చల్లగుళ్ల



నరసింహా రావు చల్లగుళ్ల కృష్ణయ్య కమల్ పాషా ఐ శ్రీను మొరిశెట్టి సాంబశివరావు మహిళా కాంగ్రెస్ నాయకురాలు కనపర్తి కుమారి మానుకోట ప్రసాద్



సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా యూత్ నాయకులు స్టూడెంట్స్ పాల్గొన్నారు..

# అప్పగించిన పనులను సమర్థవంతంగా చేయాలి

వరంగల్ సీపీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఆర్. బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వేంసూరులో రైతులకు యూరియా కొరకు సీపీఎం ధర్నా

**వేంసూరు, అక్షిత న్యూస్:** చిన్న సన్నకారు కౌలు రైతులు సాగు చేసే వ్యవసాయానికి సరిపడినంత యూరియా ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేయాలని కోరుతూ ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలో సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎర్ర రామయ్య భవనం నుండి దిక్కులు పిక్కటిల్లేలా నిన దిస్తూ శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాల యం ఎదుట ధర్నా చేసి వినతిపత్రాన్ని తహశీల్దార్ జె. మాణిక్ రావు కు అందజేశారు .తాహసిల్దార్ మాణిక్ రావు స్పందిస్తూ ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వగా ధర్నా ముగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శాఖ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లా డుతూ మండలంలో ఉన్న రైతాంగానికి యూరియా సరఫరా చేయకుండా దొడ్డి దారిన పక్కనే ఉన్న



తెలుగు రాష్ట్ర బంధువులకు అధికార బలంతో దొడ్డిదారిన తరలి పోతున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయని దీనిపై విజిలెన్స్ పోలీసు అధికారులు దృష్టి పెట్టాలని,మండల రైతాం గానికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు మండల కమిటి సభ్యులు మోరంపూడి వెంకటేశ్వరరావు సభ్యులు జి. లక్ష్మీ శ్రీదేవి రాణిరుద్రమ్మదేవి సీఐటీయూ నేత సాధు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు

## సీపీఎం వేంసూరు కార్యదర్శిగా మల్లూరు ఎన్నిక



**వేంసూరు, అక్షిత న్యూస్ :** ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్ర సీపీఎం శాఖ కార్యదర్శిగా సీపీఎం సీఐటీయూ సీనియర్ నేత మల్లూరు చంద్రశేఖర్ ను శుక్రవారం స్థానిక ఎర్రా రామయ్య భవనంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన మల్లూరు చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ వేంసూరు మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి ప్రజా పోరాటాలు చేస్తానని తెలిపారు మల్లూరు కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చు

**ఉద్యాన అధికారిని వి. ప్రమిత**





**నాగారం అక్షిత న్యూస్ :-** తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగుచేసి రైతులు అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.ప్రమిత అన్నారు. శుక్రవారం మండలంలో ఆయా గ్రామాల ఉద్యాన పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్లు కూరగాయలు మరియు ఇతర ఉద్యాన పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని, వివిద పథకాలకు సంబందించిన 2025-26 వార్షిక ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. ఆయిల్ పామ్ విస్తరణ పథకం, సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, సూక్ష్మ నీటి పారుదల పథకం, వెదురు మిషన్ పథకాలకు దరఖాస్తు చేసుకునే రైతులు అధికారులకు దరఖాస్తు చేసుకువాలని సూచించారు. పాత మామిడి తోటల పునరుద్ధరణ పథకం కింద రైతులకు ఎకరానికి 9600/- రూపాయలు రాయితీ అందించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఏరియా మేనేజర్ వి.శశి కుమార్, ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, మహేంద్ర డ్రిప్ కంపెనీ డీ సీ ఓ అఖిల్ రైతు పెసర సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినవేడుకల్లో

# ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం మెగాస్టార్ చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసినటువంటి చిరంజీవి పుట్టినరోజు వేడుకలు కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి చిరంజీవి అభిమానుల తో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి డాక్టర్ మట్టా దయానంద్ .అనంతరం సత్తుపల్లి పట్టణం లో పాదచారులకు భోజనం ప్లేట్స్ అందించే సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు

శుక్రవారం కోలాహాలం గా మెగాస్టార్ జన్మదిన వేడుకల్లో చిరంజీవి అభిమానుల తో కలిసి పాల్గొన్నారు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు.మెగాస్టార్ చిరంజీవి నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు గురించి ముఖ్యంగా చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మరియు నేత్ర దానం గురించి ఆయన గొప్ప సేవా గుణం గురించి కొనియ్యాడారు సత్తుపల్లి నియోజకవర్గం లో ఉమ్మడి రాష్ట్రాల్లో చిరంజీవి అభిమానులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి గణేష్ మాజీ కౌన్సిలర్స్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు తోట కిరణ్,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,కమల్ పాషా మాజీ కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి దూదిపాల రాంబాబు కాపు సంఘం నాయకులు రామిశెట్టి సుబ్బారావు సీనియర్ పాత్రికేయులు చిరంజీవి అభిమానులు భీమిశెట్టి రాము, బాలకృష్ణ, బత్తుల భరత్ కుమార్ కాలం రామకృష్ణ స్టూడియో రాము యాసిర్ రామిశెట్టి లక్ష్మణ్ రావు కల్నేని రాజేష్ తోట రాజేష్ ఐ శ్రీను రామిశెట్టి శ్రీను చంటి నాగు తమ్మిశెట్టి గణేష్ వంశీ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు

మెగా కుటుంబ అభిమానులు కాపు సంఘం కుటుంబ సభ్యులు చిరు యూత్ సేవా సమితి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా యూత్ నాయకులు పాల్గొన్నారు.

## చల్లంగా చూడు పోచమ్మ తల్లి

**రుద్రారం అంబేద్కర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో బోనాలు**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు ఉత్సాహంగా నిర్వహించిన ఈ పండుగలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమం గడ్డ మీది శ్రీను,కుమార్ కుటుంబ సభ్యులు మరియు కాలనీ పెద్దల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ బోనాల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథి మాట్లాడుతూ..అమ్మవారి గ్రామ ప్రజలపై ఉండాలని,సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం గ్రామ ఐక్యతకు ప్రతీక అని వారు కొనియాడారు. నిర్వాహకులు కుమార్ మాట్లాడుతూ,అమ్మవారి ఆశీస్సులతో ఈ సంవత్సరం బోనాల పండుగను దిగ్విజయంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు,పండుగ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాంప్రదాయ దుస్తుల్లో డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకురావడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ వాతావరణం అంబేద్కర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభను నింపింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తల వెంట్రుకలు అందజేసిన విద్యార్థిని

**వెంట్రుకలు లేని వారికి వినియోగించేందుకు స్వచ్ఛంద సంస్థకు తన వెంట్రుకలు అందజేసిన విద్యార్థిని**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఇంటర్ బైపిసి చదువుతున్న విద్యార్థిని కౌటం మేఘన క్యాన్సర్ పేషెంట్స్ కొరకు తన యొక్క తల వెంట్రుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జనగాం శివకుమార్ కు అందజేసింది. ఈ సందర్భంగా విద్యార్థిని మేఘన మాట్లాడుతూ టీవీలో వచ్చిన ఒక కార్యక్రమాన్ని చూసి రేడియేషన్ ద్వారా వెంట్రుకలు కోల్పోతున్న మహిళలకు స్వచ్ఛంద సంస్థలు విగ్గులు తయారుచేసి ఇస్తున్నారని దీనికి చాలామంది సెలబ్రిటీస్ కూడా వారి యొక్క వెంట్రుకలు ఇవ్వడం జరుగుతుందని తెలుసుకొని ఓ స్వచ్ఛంద సంస్థకు తన వెంట్రుకలు అందజేయాలని ఇవి క్యాన్సర్ పేషెంట్ కు ఉపయోగపడాలని తెలియజేస్తూ తన వెంట్రుకలను కళాశాల ప్రిన్సిపాల్ కి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్న వయసు అయిన పెద్ద మనసుతో మేఘన చేసిన పని మహిళలకు ఆదర్శంగా ఉంటుందని తెలియజేస్తూ మేఘనను శాలువాతో సత్కరించారు. మేఘన తల వెంట్రుకలను కొరియర్ ద్వారా హైదరాబాద్ హెయిర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు పంపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేదాసి వెంకటేశ్వర కుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అనుమాండ్ల విద్యాసాగర్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతానన్న

# యల్క సోమయ్య గౌడ్

**అక్షిత న్యూస్ అనంతగిరి** జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న జిల్లాలో పెండింగ్ క్లైమలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, నూతన విధానాలను ప్రవేశపెట్టి కార్మికులకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందని, తక్షణమే జిల్లాలో ఉన్న పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి కార్మికులకు నష్టం కలిగించే బయోమెట్రిక్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ఉద్యమానికి సిద్ధమవుతావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ అప్ప చెప్పవద్దని, నిధులను పక్కదారి పట్టించాలని చూస్తున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా నూకల కిష్టయ్య ఉపాధ్యక్షులుగా మాదాసు శ్రీను ప్రధాన కార్యదర్శి మాదాసు సంగయ్య సహాయ కార్యదర్శి మాదాసు శీను (ఎన్టీఆర్) కమిటీ సభ్యులుగా మట్టపల్లి ఉపేందర్ చల్ల కనకయ్య కొత్తపల్లి అబ్రెల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిఐటియు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గండు ఉపేందర్ గౌడ్ దార్ల గురవయ్య మాదాసు గామయ్య సురేష్

బ్రహ్మాచారి గోపి వెంకటేశ్వర్లు బుచ్చయ్య ఉపేందర్ సత్యనారాయణ పాపయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జట్టు స్ఫూర్తి.. స్నేహాలను పెంపొందించిన సెలెస్టియా

## గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాదులో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో గురు-శుక్రవారాలలో సెలెస్టియా-2025 పేరిట నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి.జట్టు స్ఫూర్తిని, శాశ్వత స్నేహాలను, నూతన విద్యార్థులలో బలమైన అనుబంధాన్ని పెంపొందించాయి. 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మరపురాని ప్రారంభాన్నిచ్చాయి.కొత్త విద్యార్థులు తమ సహచరులతో బంధం ఏర్పరచుకోవడానికి, సీనియర్లతో ఆనందంగా సంభాషించడానికి ముందుకు రావడంతో ఈ వేడుక ఉత్సాహం, సంగీతం,నృత్యం,స్నేహంతో నిండిపోయింది ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల నుంచి



సరదాగా సాగిన ఆటల వరకు,ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్ లో పాల్గొన్నవారు విశ్వాసం ,సమతుల్యత,శైలిని ప్రదర్శించి,ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.శాస్త్రీయ, సినీ నృత్యాలు



కేరింతలతో మార్మోగాయి.చిన్న స్కిట్లు నవ్వులు పూయించాయి.వాద్యపరికరాలు హోరెత్తించాయి. మొత్తంగా ఆయా విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సామర్థ్యం,నైపుణ్యాలను వెలికితీశాయి.మిస్టర్ అండ్ మిసెస్ ఫ్రెషర్ కిరీట ధారణతో ఈ కార్యక్రమం ముగిసింది.వీరిని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ,ఆతిథ్యం-క్యాంపస్ లైఫ్ విభాగం డైరెక్టర్ అంబికా ఫిలిప్ సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కొత్తగా చేరేవారు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి,గీతం కమ్యూనిటీలో సభ్యులు కావడం అంటే,ఇంట్లో ఉన్నట్టుగా భావించేలా ఒక శక్తివంతమైన వేదికను సృష్టించడంలో విద్యార్థి నిర్వాహకులు చేసిన కృషిని ప్రశంసించారు.కొత్త విద్యార్థులు తమ విద్యా ప్రయాణానికి నిజంగా చిరస్మరణీయమైన ప్రారంభాన్ని ఇచ్చినందుకు వారి సీనియర్లకు కృతజ్ఞతలు తెలపడంతో,ఈ రెండు రోజుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా ముగిశాయి.



# ముందస్తుగా బిజెపి నాయకుల అరెస్ట్



**నాగారం అక్షిత న్యూస్ :-** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా చలో సెక్రటేరియట్ ముట్టడికి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ మండల నాయకులను ముందస్తుగా శుక్రవారం నాగారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంభ కరుణాకర్ మాట్లాడుతూ బిజెపి నాయకులను పోలీసులతో అరెస్టు చేయించి భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం పేరుతో, ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలుకుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నానా గడ్డి కరిచి, పొంతన లేని మాటలతో అమలు చేయలేని వాగ్దానాలను ఇచ్చి, అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను, మరియు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అన్నింటిని తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుంభం కర్ణాకర్, బిజెపి జిల్లా కార్యదర్శి నాయకులు దేశగాని నరసయ్య, బిజెపి మండల నాయకులు మల్లెపాక ఎలేందర్, భాషబోయిన యాదగిరి, నీలం లింగయ్య, గెండెల ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం సిఐటియు

## కిర్బీ పరిశ్రమలో యూనియన్ ఆఫీస్ ప్రారంభం

### జిల్లా కోశాధికారి కే.రాజయ్య




**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** కార్మికులకు అండగ సిఐటియు జెండా ఉంటుందని సిఐటియు జిల్లా కోశాధికారి కే.రాజయ్య అన్నారు.శుక్రవారం పాశమైలారం ప్రాంతంలోని కిర్బీ పరిశ్రమలో సిఐటియు యూనియన్ ఆఫీస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతర పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు,కార్మికుల సమస్యలన్నీ సిఐటియు ద్వారానే పరిష్కారం అవుతాయని అన్నారు,అనేక వేతన ఒప్పందాలు,సౌకర్యాలు సిఐటియు సాధిస్తుందని ఆయన అన్నారు.సిఐటియు వలనే కార్మికుల న్యాయం జరుగుతుందని,ఎల్లవేళలా నాయకత్వం అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు,పోరాడే జెండానే కార్మికులు ఆదరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వి.ఎస్.రాజు, నాయకులు తలారి శ్రీనివాసు, లఖాన్,లక్ష్మను,రాములు,బిలాల్, శంకరు,మహేశ్వర్ రెడ్డి, ప్రభు,సుధాకర్,శ్యాంసుందర్, విట్టల్,మల్లేష్,రాజేష్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి హటావో..
# తెలంగాణ బచ్చావో

### గో బ్యాక్ మార్వాడి అంటూ ర్యాలీ
### స్వచ్ఛందంగా బంద్‌ను కొనసాగుతున్న వ్యాపారులు

ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి : మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం పలు వ్యాపారస్తులు ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఇందిరాల రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మడుపు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో సాగర్ హైవే, మంచాల రోడ్డు, పాత బస్టాండ్ రోడ్డు లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని మార్వాడి హటావో తెలంగాణ బచ్చావో, గో బ్యాక్ మార్వాడి.. సేవ్ తెలంగాణ అంటూ.. నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా ర్యాలీతో వచ్చి ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్త్ ఇండియా నుంచి ఇక్కడకు వచ్చి తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, గోమాత సంరక్షణ పేరిట గోపేడా



గోమూత్రం నెయ్యి పాల వ్యాపారం చేస్తూ ఉన్నారు, ఇక్కడ ఉన్న స్థానిక ప్రజలను మోసం చేస్తున్నారని, స్థానికంగా ఉన్న గుడిలలో కూడా బ్రాహ్మణులను అక్కడి నుంచి తీసుకొచ్చి ఇక్కడ పూజలు చేయిస్తున్నారని, హిందూ మతం పేరుతో ఇక్కడ వ్యాపారం చేస్తూ ఇక్కడున్న స్థానికులను వ్యాపారం చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మార్వాడీలు అన్ని వ్యాపారాలకు విస్తరిస్తున్నారని, వాళ్ల మనుషులకే ఉద్యోగాలు ఇస్తున్నారని,



ప్రజలకు నాసిరకం వస్తువులు అమ్ముతున్నారని పేర్కొన్నారు. మార్వాడి లకు వ్యతిరేకంగా బంద్ కు మద్దతుగా ఇబ్రహీంపట్నం లోని వ్యాపారులైన.. కిరాణా, వస్త్ర,వర్తక,స్వర్ణకార, విశ్వబ్రాహ్మణ, ఇతర వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రు రఘుపతి, కొండ్రు దయానంద్, భర్తకి జగన్, ఆమదాల యాదగిరి,బండి మహేష్,ఆబేద్ షబ్బీర్, వర్తక సంఘం అధ్యక్షుడు కిరణప్ప, మొబైల్ సంఘం నాయకులు సాగర్, యాదగిరి, విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీనివాస్, విక్రమ్ చారి,వీరాచారి,హాస్టల్ అసోసియే నాయకులు శ్రీనివాస్, రవి, రామకృష్ణ,మహేష్ గౌడ, సంఘం నాయకులు శివ కుమార్,వేణుగోపాల్ గౌడ్, శ్రావణ్ కుమార్, వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు బెల్లం పాండు గుప్త తో పాటు ఇంపారడైజ్ వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హామీలకే పరిమితం కానీ ప్రజలకు న్యాయం చేయని ప్రభుత్వం

### రైతులకు ఎరువులు అందియ్యని కాంగ్రెస్ ప్రభుత్వం
### బూటకపు మాటలతో బురిడీ
### ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
### బి ఆర్ స్ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి



అక్షిత న్యూస్ అనంతగిరి తెలంగాణ ప్రజలను బూటకపు మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చారని బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నల్లా భూపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల్లో చెప్పిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతుందని,కనీసం కనికరము లేని కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఇంత దురుసు ప్రవర్తన ఏమిటి?అని ప్రభుత్వాన్ని దుయ్యపుట్టారు.ఎన్నికల మేనిఫెస్టో లో నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు.ఇప్పటికైనా మొండి వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.అనంతరం మండల ప్రధాన కార్యదర్శి గుగులో శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పేరు చెప్పి యువతను మోసం చేశారని,రాష్ట్రంలో యువతకు ఆ పథకం ఊసే లేదన్నారు. అంతేకాకుండా ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం ప్రతి నెలకు 2500 రూపాయలు అని చెప్పి,కాలం వెల్లబుర్చుకుంటూరని అని అన్నారు. రైతులకు కనీసం రుణమాఫీ 40% కూడా పూర్తికాలేదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యండి అఫ్జల్, పార్టీ సీనియర్ నాయకులు పి వీరయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బోస్, మండల పార్టీ నాయకులు, కల్వకుంట్ల బిక్షం,కాకాని వెంకటేశ్వర్లు,దొంగరి నాగేశ్వరరావు,మాజీ ఉప సర్పంచ్ ఎస్కె కమల్,కంటూ శ్రీకాంత్,భూక్య జయరాం, మట్టపల్లి శ్రీను,బెల్లంకొండ ఏడుకొండలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ అదనపు కలెక్టర్



సూర్యాపేట టౌన్, ఆగస్టు 22 అక్షిత న్యూస్: సూర్యాపేట జిల్లా చివ్వెంల ఎస్ టి బాలికల ఆశ్రమ పాఠశాలను శు క్రవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, వంట గదిని పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యతతో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఎం ఎల్ ఎస్ పాయింట్ లను ఆయన పరిశీలించారు. రైతులకు ఉన్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం పాత పాడి క్లీనర్లను ఆధునాతన పాడీ క్లీనర్లుగా మార్పటం జరుగిందని, అలాగే 17 తేమ శాతం తెచ్చేందుకు ఒకే సారి 30 క్వింటాల ధాన్యం ఆరబెట్టే డ్రైయర్స్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా రేషన్ షాప్ లకు సెప్టెంబర్ కోటా బియ్యాన్ని పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మహిళా ఖైదీ మృతిపై అనేక అనుమానాలు?

### నర్సంపేటలో మహిళా ఖైదీ మృతి

వరంగల్,అక్షిత బ్యూరో: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మహిళా సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెండ్యాల సుచరిత (35) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఫిట్స్ వచ్చిన మహిళ ఖైదీని కొట్టడంతో స్పృహ తప్పి పడిపోయినట్లు సమాచారం. వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ మరణించి నట్టు అధికారులు తెలిపారు.అయితే ఖైదీ మృతి పరిస్థితులను తోటి మహిళా ఖైదీలు ప్రశ్నిస్తున్నారు. ఫిట్స్ రావడంతో బుధవారం రాత్రి నుంచే సిబ్బందికి సమాచారం ఇచ్చినా స్పందన ఆలస్యం కావడమే కాకుండా, గురువారం ఉదయం మహిళా జైలు సూపరింటెంట్ స్వయంగా అక్కడకు వచ్చి నీళ్ల పోయాలని చెప్పి, బకెట్ తో నీళ్ళు పోస్తుండగా దానికి "అభిషేకం" చేస్తున్నారా? ఒకేసారి కుమ్మరియండి అని మాట్లాడుతూ, అంతటితో ఆగకుండా లాఠీతో కొట్టరనే ఆరోపణలు వెలువడుతున్నాయి.

ఈ దాడి వల్ల సుచరిత స్పృహ తప్పి పడిపోగా, వెంటనే తోటి మహిళా ఖైదీలు చూసి మేడం చనిపోయింది అని తెలుపగా, వెంటనే సదరు మహిళా ఖైదీ తడి బట్టలు మార్పించి, పొడి బట్టలు వేయమని చెప్పి, హుటాహుటిన ఆటో తెప్పించి హాస్పిటల్ కు తరలించారని విశ్వసనీయ సమాచారం. ఇక ఖైదీలకు జైలులో సరైన వైద్యసదుపాయాలు లేవని, సిబ్బంది ప్రవర్తన



హింసాత్మకంగా ఉంటుందని, సూపరింటెండెంట్ మాటలు చెప్పరాని విధంగా ఉంటుందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. తోటి ఖైదీల వాంగ్మూలాలను పూర్తిగా రికార్డు చేయాలని, నిజనిజాలు వెలికితీయాలని మృతురాలి బంధువులు కోరుతున్నారు.

**దళిత సంఘాల ఆగ్రహం**

దీనిపై దళిత సంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మహిళా ఖైదీ మృతికి కారణమైన ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.ఈ ఘటనతో జైలు సిబ్బంది ప్రవర్తన మరోసారి ప్రశ్నార్థకమైంది.

## కమ్యూనిస్టు పార్టీ బలోపేతమే లక్ష్యంగా

# గాజులరామారం మహాసభ

దండు ఆదినారాయణ





**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 19 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో నిర్వహించడం జరుగిందని మహాసభల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ సత్తుపల్లి నుండి ప్రతినిధిగా ఎన్నికవ్వటం జరిగిందని మహాసభలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీ అజీజ్ పాషా సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు పాల్గొని ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకుని పోవడానికి కావలసిన దిశా దశా చూపిస్తూ పోరాటాలకు నాయకత్వం వహించే విధంగా ఈ మహాసభలు నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కులం మతం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీని కదిలించటమే లక్ష్యంగా పనిచేయాలని మహాసభలో తీర్మానం చేయడం జరిగిందని మహాసభలో ఈ రాష్ట్రంలో పేదలు కార్మికులు దళితులు మైనార్టీలు గిరిజనులు రైతులు వ్యవసాయ కూలీలు యువకులు విద్యార్థులు మహిళల సమస్యలపై చర్చించి రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయటమే లక్ష్యంగా ఈ మహాసభ జరిగినట్లు దండు ఆదినారాయణ తెలిపారు ఈ మహాసభలకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి నిమ్మటూరు రామకృష్ణ ఏఐటియుసి జిల్లా నాయకులు షేక్ రంజాన్ బీ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు.

# గ్రామీణాభివృద్ధికి పనుల జాతర మండల వ్యాప్తంగా ప్రారంభం



**అక్షిత న్యూస్ అనంతగిరి** రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, ప్రజలకు ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక సదుపాయాల విస్తరణ కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పనుల జాతర 2025' కార్యక్ర మాన్ని ప్రారంభిస్తున్నది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమం శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లు మాట్లాడుతూ.. గ్రామీణ మంచినీటి సరఫరా వంటి కీలక విభాగాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులు ప్రారంభమవుతాయి అని. ఉపాధి హామీ నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాల నిర్మాణం, పొలం బాటలు వేయడం, నర్సరీల పెంపకం, జలనిధి పథకం కింద చెక్ డ్యాములు, ఊటకుంటల నిర్మాణాలను చేపడుతారు అని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్లాస్టిక్ వెస్ట్ యూనిట్లు, సగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సు, అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్లను నిర్మించనున్నారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధులతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ రహదారుల నిర్మాణం, ఆర్ డబ్ల్యూఎస్ శాఖతో తాగునీటి సరఫరా పనులు ప్రారంభం కానున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఏలు,ఆయా గ్రామాల కార్యద ర్శులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ జాన్ పహాడ్‌లో మోటివేషన్ క్లాసులు




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ జాన్ పహాడ్ పాఠశాల లో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహిం చారు. క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ వీరవెల్లి శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన అభ్యసనమే ఉన్నత స్థానాలకు దోహదపడుతుందని, ప్రతిభను పెంపొందించుకొని విజయాలను సాధించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు,గంధం శావయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా లింగయ్యతో పాటు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రమ, శ్రీనివాస్, అజారుద్దీన్, రవి, విజయ్ కుమారి, ప్రభాకర్,కానిస్టేబుల్ ఎస్కే అజీముద్దీన్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర ప్రారంభం



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 22, అక్షిత న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పనులు జాతర పథకాన్ని శు క్రవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చివ్వెంల మండలం కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో పశువుల పాకలు, గ్రామీణ రహదారులు, కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ లు, టాయిలెట్లు, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్లు, ఇతర ప్రజోపయోగ పనులను ఈ పథకం ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రాధాన్యతనిస్తు వ్యక్తిగత సోక్ పిట్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పశువుల పాకలు, ఉద్యాన మొక్కల పెంపకం వంటి పనులను చేపట్టడం, గతంలో చేపట్టిన పనులను ప్రారంభించనున్నామన్నారు. 2 వ వార్డు లో వడ్డేపల్లి రాములు అనే లబ్ధిదారు రూ. 78500 వేల వ్యయంతో నిర్మించుకున్న పశువుల పాకను ప్రారంభించారు. అనంతరం ఎస్ బి ఐ సమీపంలోనున్న ఎలుక ప్రమీల అనే లబ్దిదారు నిర్మించుకోనున్న పశువుల పాక పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పశువుల పాక పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేసుకోవాలని, పనుల్లో నాణ్యతగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ డి ఓ వీ.వి. అప్పారావు, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఉపాధి హామీ ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు. అనంతరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు.

## ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రతి విద్యార్థి ప్రశ్నించడం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవచ్చని ప్రశ్న ఎక్కడైతే ఉంటుందో సమాధానం కూడా అక్కడే ఉంటుందని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శు క్రవారం స్థానిక మిర్యాలగూడలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంత్ర, తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వాటిని నమ్మవద్దన్నారు. సామాజికవేత్త డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని రోజువారి ఆహారంలో ఆకుకూరలు గుడ్డు పప్పు లాంటివి తినడం ద్వారా శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్ విటమిన్స్ అందుతాయని ఆపిల్ కన్నా అరటి మేలు చేస్తుందని లడ్డు కన్నా గుడ్డు మరి ఎంతో మంచిదన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య, స్వామి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, రేణుక, పేరయ్య పాల్గొన్నారు

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

శనివారం ।23। ఆగస్టు । 2025

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి







**జడ్చర్ల మండలం**

**గంగాపూర్ పిహెచ్ సి తనిఖీ**

**ఆసుపత్రి నిర్వహణ, ఆవరణలో అపరిశుభ్రత పట్ల ఆగ్రహం**

**కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** పిహెచ్ సి వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్ పి హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు పి.హెచ్.సి ఆవరణలో వర్షానికి విరిగిపోయిన చెట్టు అలాగే ఉండడం , బయట చెత్తాచెదారం పడి ఉండి చూసి పి.హెచ్.సి లోపల పరిశుభ్రత లేకపోవడం గమనించి కలెక్టర్ సంబధిత వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు పి. హెచ్.సి. నిర్వహణ బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు వైద్యులు,సిబ్బంది పని తీరు మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పి.హెచ్. సి ఆవరణ, గదులు, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ.పి. రిజిస్టర్ ను పరిశీలించారు . ఇప్పటివరకు ఎంతమంది ఓ.పి.నమోదు అయ్యారు? 64 మంది ఓ.పి .నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. పి. హెచ్. సి కి ఎటువంటి కేసులు వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. **జ్వరం, దగ్గు, కోల్డ్,** ఒళ్ళు నొప్పుల తో వస్తున్నారు అని కలెక్టర్ కు వివరించారు. డెంగ్యూ కేసుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. జులై నెలలో 5 డెంగ్యూ కేసులు నమోదు జరిగినట్లు,ఆగస్టు నెలలో ఎటువంటి కేసులు లేవని తెలిపారు.ఆసుపత్రిలో మందుల గది, ల్యాబ్ రూం ను పరిశీలించారు. రక్త పరీక్షలు కు తీసుకున్న టి హబ్ కు ఎప్పుడు పంపిస్తారు అని అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కింద 64 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు.వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్,మండల అధికారులు ఉన్నారు

## యమునా మృతి బాధాకరం

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.**



**నడిగూడెం, అక్షిత న్యూస్:** బదేటి యమునా అకాల మృతి అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామానికి చెందిన బదేటి యమునా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా మృతురాలి పార్థివదేహంపై పూలమాలు లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బదేటి వెంకటేశ్వర్లు, దేవబత్తిని రమేష్ ప్రసాద్, రవి, వీరబాబు,కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదల సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పాండు**




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పేద ప్రజలు నివసించే స్లమ్ ఏరియాలలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్యయన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ కాల్వకట్ట వద్ద ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రకాష్ నగర్ లో అత్యధిక మంది పేద ప్రజలు నివసిస్తున్నారని నిత్యం కూలి నాలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఆయా ప్రాంతాలలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని అకాల వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధి దీపాలు వెలగక అంధకారంలో కాలం వెళ్ల దీస్తున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పన కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంతల మయమైన రోడ్లను వెంటనే పూడ్చాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరాంనాయక్, నిరంజన్, కుంచం లింగయ్య, కంచర్ల ఊర్మిళ, వెంకటయ్య, సుకన్య, శిల్పా, లక్ష్మమ్మ, అంజయ్య, మేకల కాశమ్మ, రాజీలు, యాదమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు యూనిఫార్మ్, నోట్బుక్స్ పంపిణీ







**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** స్థానిక జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. గోపి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు డా. మట్టా రాఘమయి మరియు సిపిడిసి సభ్యులు డా. మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్ మరియు ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నోట్బుక్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యురాలు డా. రాఘమయి రాగమయి మాట్లాడుతూ నియోజకవర్గంలో 2000 మంది జూనియర్, డిగ్రీ విద్యార్థులకు యూనిఫామ్స్ నోట్ బుక్స్ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడానికి 24 గంటలు తమ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు వారు ఏర్పాటుచేసిన సౌకర్యాలను వినియోగించుకొని కళాశాల పేరు ప్రతిష్టలను కాపాడుతూ ఉన్నత స్థానానికి చేరాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. సిపిడిసి సభ్యులు డా.దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ వారు చదువుకునే రోజులలో పడిన ఇబ్బందులు తమ నియోజకవర్గ విద్యార్థులు పడకూడదని విద్య మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ షేక్ పీర్ సాహెబ్ మరియు అధ్యాపక అధ్యాపకేతరులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయండి

**జేఏసీ చైర్మన్ వి నరసయ్య పంతులు**



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని చేర్యాల రూరల్ చేర్యాల టౌన్ కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ను చేర్యాల రెవిన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య కోరారు. శుక్రవారం చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరసయ్య పంతులు మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఈనెల 5వ తేదీ నుండి 18వ తేదీ వరకు బైక్ ర్యాలీలు జయప్రదంగా నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని అయినా ఏ మాత్రం స్పందన లేదన్నారు. చేర్యాల అభివృద్ధి కావాలంటే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ డివిజన్ జేఏసీ లోని అన్ని భాగస్వామ్య పార్టీలు నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాలు వాణిజ్య వర్తక సంఘాలు ప్రజాసంఘాలు ఉద్యోగ కార్మిక యువజన సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని 25వ తేదీన దుద్దెడ క్రాస్ రోడ్డు వద్ద జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్, పాండు, కరుణాకర్, సంజీవులు, నారాయణ రెడ్డి, సంతోష్, మల్లేశం, సత్తిరెడ్డి, యాదగిరి, కిషన్, వెంకట్, తిరుపతి రెడ్డి, శ్రీహరి, రాజేందర్, సాగర్, అంజయ్య, బాలనర్సు, మానస, పార్వతి, ప్రభాకర్, దాసు తదితరులు పాల్గొన్నారు